మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 66 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## భారీగా గోల్డ్ స్మగ్లింగ్‌కు యత్నాకు బిఎస్ఎఫ్ భగ్నం

### బెంగాల్లో ఓ ఇంట్లో 16.07 కేజీల బంగారు బిస్కట్లు స్వాధీనం



కోల్‌కొతా, మే 27 (ప్రజా మంటలు): గోల్డ్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ జవాన్లు అడ్డుకున్నారు. ఒక ఇంటిని చుట్టుముట్టారు. గ్రామస్తుల సమక్షంలో తనిఖీ చేశారు. కోట్ల విలువైన బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మిగతా 2లో..



# ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

### మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్

### పోలింగ్ కేంద్రాల్లో బారులుతీరిన గ్రాడ్యుయేట్లు

వరంగల్, మే 27 (ప్రజా మంటలు): తెలంగాణలో వరంగల్ - నల్గొండ- ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ ముగిసింది. మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరిగింది. బరిలో 52 మంది అభ్యర్థులు ఉండగా.. మూడు పార్టీల మధ్య ప్రధాన పోటీ జరిగింది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ 49.53 శాతం పోలింగ్ నమోదైంది. మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో పోలింగ్ జరిగింది. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు అధికారులు తరలించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు వరంగల్ లో 30 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ జిల్లాలో 28.38 శాతం, మిగతా 2లో..

### ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

### ట్యాంక్‌బండ్‌పై వినూత్నరీతిలో కార్నివాల్

### ఫుడ్‌కోర్టులు, లేజర్ షోలు..హస్తకళా ప్రదర్శనలు

### అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సిఎస్ శాంతికుమారి



# ఘనంగా ‘అవతరణం’

హైదరాబాద్,మే(ప్రజా మంటలు): తెలంగాణ దశాబ్ది అవతరణోత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేయబోతున్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ రవిగుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులలతోపాటు నగరంలోని పేరొందిన హోటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు.


## వారంలో చెన్నై ఎయిర్‌పోర్టును పేల్చేస్తాం..

### ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు

### అప్రమత్తమైన విమాన సిబ్బంది

2లో..





## విచారణకు సహకరిస్తా.. రేవణ్ణ

### మే 31న పోలీసుల ఎదుట హాజరవుతా

న్యూఢిల్లీ, మే 27 (ప్రజా మంటలు): తన సెక్స్ టేపులు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు తనపై లైంగిక వేధింపుల కేసుల నేపథ్యంలో కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.. దాదాపు అతను దేశం విడిచి వెళ్లి నెల దాటి పోయింది. అయితే.. తాజాగా కీలక కథనం బయటికొచ్చింది. మే 31న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు మిగతా 2లో..

# అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం

### ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అమల్లోకి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### రాహుల్ గాంధీ బహిరంగ సభలో కూలిన స్టేజీ


### తప్పిన ప్రమాదం.. ఊపిరిపీల్చుకున్న నేతలు



పాట్నా, మే 27 (ప్రజా మంటలు): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. జూన్ 4న ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వం రాబోతోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అగ్నివీర్ పథకాన్ని అంతం చేస్తామని పేర్కొన్నారు. నన్ను దేవుడే పంపించాడంటూ ఇటీవల మోడీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. జూన్ 4 తర్వాత అవినీతి గురించి ఈడీ మోడీని అడిగితే, నాకేమీ తెలియదు.. నన్ను పంపింది దేవుడే అని చెబుతారా అని ప్రశ్నించారు. దేశంలోని యువతకు ఉపాధి కల్పించడంలో మోడీ విఫలమయ్యారని ఆరోపించారు. మోడీ జీ సుదీర్ఘ ప్రసంగాలు చేయడం మానేయండి.. దేశాన్ని విభజించడానికి ప్రయత్నించవద్దని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలోని యువతకు ఎంత ఉపాధి కల్పించారో, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముందుగా బీహార్ యువతకు చెప్పాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2 కోట్ల ఉద్యోగాల గురించి మాట్లాడిన మీరు ఒక్క యువకుడికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని చెప్పారు. మరోవైపు.. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ చేస్తామని, మహిళలకు ఆర్థిక సాయం అందించడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితిలో మిగతా 2లో..


## తొలిసారి 76k భారీ లాభాల్లోకి

### ఆఖర్లో లాభాలన్నీ ఆవిరి



3లో..

## ప్రజా నాడి




# కాంగ్రెస్ 40 సీట్లు దాటదు..

### వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే

### ఎపిలోనూ ఎన్డీయే పాలన ఏర్పాటు

### సమాజ్‌వాదీ పార్టీకి నాలుగు కూడా రావు

### కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై అమిత్ షా విమర్శలు

### ఎండాకాలం ఎన్నికలకు ఇక ముగింపు పలుకుతాం

### జమిలి ఎన్నికలతో వరుస ఎన్నికలకు స్వస్తి

### కేంద్రహోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ



న్యూఢిల్లీ, మే 27 (ప్రజా మంటలు): విభజన సందర్భంగా ఎపికి ఒనగూర్చే ప్రయోజనాల విషయంలో కేంద్రం ఓ రకంగా చేతులు ఎత్తేసిందనే చెప్పాలి. కానీ చాలానే చేశామని బిజెపి ప్రకటించుకుంది. పైగా విశాఖ ఉక్కును తెగనమ్మే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి వైఫల్యాలు అనేకం. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా ఒక్కటంటే ఒక్క మేలు చేయలేదు. అయినా ఎపిలో గణనీయంగా సీట్లు గెల్చుకో బోతన్నట్లు కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా వచ్చేది ఎన్డీయే సర్కారేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని సంపూర్ణ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో తాము దాదాపు 17 లోక్‌సభ స్థానాలను గెల్చుకుంటామనీ విశ్వాసం వ్యక్తం చేశారు. సార్వత్రిక సమరంలో దేశవ్యాప్తంగా 400కుపైగా సీట్లు సాధిస్తామన్నారు. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సమయం వచ్చేసిందని షా అన్నారు. వాటితో ఎన్నికల వ్యయం దిగివస్తుందని పేర్కొన్నారు. మండే ఎండల్లో కాకుండా, మరేదైనా సమయంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడంపై కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్‌లలోనూ ఈ దఫా కమలదళం ప్రభుత్వాలను ఏర్పాటుచేస్తుందని జోస్యం చెప్పారు. ఓ ప్రముఖ వార్తాసంస్థతో ఆయన పలు అంశాలపై మాట్లాడుతూ ఎపిలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుతందని అన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చాక.. ఐదేళ్ల కాలంలో విస్తృత సంప్రదింపుల అనంతరం దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని తాము అమలు చేయనున్నట్లు షా చెప్పారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే కాకుండా, విపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాల్లోనూ ఈ దఫా తమకు మెరుగైన ఫలితాలు వస్తాయని షా ధీమాగా పేర్కొన్నారు. 147 సీట్లున్న మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# భారీగా గోల్డ్ స్మగ్లింగ్‌కు యత్నాకు బిఎస్ఎఫ్ భగ్నం

ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు గ్రామంలోని ఒక ఇంట్లో స్మగ్లింగ్ కోసం భారీగా బంగారాన్ని దాచినట్లు బీఎస్ఎఫ్‌కు ఇంటెలిజెన్స్ సమాచారం అందింది. కాగా, బీఎస్ఎఫ్ అధికారులు, జవాన్లు ఆదివారం ఆ ఇంటిని చుట్టుముట్టారు. గ్రామస్తుల సమక్షంలో ఆ ఇంట్లో సోదాలు చేశారు. లోపల దాచిన 86 బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. 16.07 కేజీల బరువున్న గోల్డ్ బిస్కెట్ల విలువ రూ.12 కోట్లకుపైగా ఉంటుందని బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి దీని గురించి ప్రశ్నిస్తున్నారు.

## ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

హనుమకొండ జిల్లాలో 32.90 శాతం, వరంగల్ జిల్లాలో 31.05 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 28.49 శాతం, భూపాలపల్లి జిల్లాలో 27.69 శాతం పోలింగ్ నమోదు కాగా.. ములుగు జిల్లాలో 31.99 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భార్యతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం భువనగిరి జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ తో కలిసి సందర్శించారు. అటు హనుమకొండలోని పింగిలి జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓటేశారు. ఇటు నకిరేకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సతీ సమేతంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండ జిల్లా హాలియాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. మరోవైపు.. సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సైతం ఓటేశారు. హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతోంది. మొత్తం 600 పోలింగ్ బూత్ ల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా.. అత్యధికంగా పురుష ఓటర్లే ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో లక్షా 23వేల 985 మంది, నల్గొండ ఉమ్మడి జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఖఖమ్మం నగరంలో 57 పోలింగ్ కేంద్రాలున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కోసం 129 బ్యాలెట్ బాక్సులను అధికారులు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పక్రియ నిర్వహిస్తున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు తరలింపునకు అధికారులు ఏర్నాట్లు చేసారు. 12 జిల్లాల్లో ఈ పోలింగ్ కొనసాగుతోంది. బ్యాలెట్ ద్వారా పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం ఓటర్లు 4,63,839, 605 కాగా.. పోలింగ్ కేంద్రాలు, 807 బ్యాలెట్ బాక్సులున్నాయి. పురుష ఓటర్లు...2 లక్షల 88 వేల 189 మంది, మహిళలు లక్ష 75 వేల 645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. 'ఖమ్మం ? నల్లగొండ ? వరంగల్' పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు. ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.

# అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం

మార్పులు వస్తాయని రాహుల్ గాంధీ తెలిపారు. మరోవైపు.. ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కూడా బీజేపీపై విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులెవరూ మోడీ ప్రసంగాన్ని వినడానికి ఇష్టపడేంతగా ప్రధాని భాష స్థాయి పడిపోయిందని అన్నారు. కాగా.. ప్రస్తుతం దేశంలోని నేతలంతా చివరి దశ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. పాట్నాలోని పాలిగంజ్‌లో భారత కూటమి బహిరంగ సభ జరిగింది. రాహుల్ గాంధీ, తేజస్వి, ఇతర నేతలు కూడా ఈ సమావేశానికి చేరుకున్నారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్, ఇతర భారత కూటమి నాయకులు వేదికపైకి చేరుకున్నారు. వేదిక అకస్మాత్తుగా విరిగిపోయింది. అయితే.. అదృష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. స్టేజ్ కూలిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వేదిక కూలే సమయంలో మిసా భారతి రాహుల్‌గాంధీ చేయి పట్టుకుని నిలబడ్డారు. కొంత సమయం తర్వాత భద్రతా సిబ్బంది రాహుల్ వద్దకు చేరుకోగా.. తాను క్షేమంగా ఉన్నానని చెప్పడం వీడియోలో కనిపించింది. మరికొందరు నేతలు వేదికపై తేజస్వి యాదవ్ ను పట్టుకున్నారు. అంతకుముందు పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ పలు ప్రశ్నలు సంధించారు. కాగా.. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దేశంలో ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ పూర్తయింది. ఆరో దశ ఓటింగ్ మే 25న ముగిసింది. ఏడో, చివరి దశ లోక్‌సభ పోలింగ్ జూన్ 1న ఉంది. ఈ దశలో 57 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఏడు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ లో కూడా ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

# వారంలో చెన్నై ఎయిర్‌పోర్టును పేల్చేస్తాం.. ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు

## అప్రమత్తమైన విమాన సిబ్బంది

చెన్నై, మే 27 (ప్రజా మంటలు):

దేశంలోని చాలా ప్రాంతాలకు ఈ మధ్యకాలంలో బెదిరింపులు తీవ్రమయ్యాయి. ఈ జాబితాలోకి చెన్నై కూడా చేరిపోయింది. వారం రోజుల్లో చెన్నై ఎయిర్‌పోర్టును పేల్చేస్తామంటూ ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దీంతో విమాన సిబ్బంది అలర్ట్ అయ్యారు. పోలీసులు, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగాయి. అంతేకాదు ప్రతీ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులపై ఓ కన్నేశారు. సీసీ కెమెరాల ద్వారా పదేపదే ఎయిర్‌పోర్టు వచ్చేవాళ్లపై నిఘా పెట్టారు. నకిలీ వెబ్‌సైట్ల నుంచి ఈ- మెయిల్ పంపించినట్టు సమాచారం. దీని వెనుక డ్రగ్స్ ముఠా ఉంటుందని అనుమానిస్తున్నారు అధికారులు. రెండు రోజులుగా విమానాశ్రయం మొత్తాన్ని గాలిస్తున్నారు పోలీసులు. ఇటీవలకాలంలో చెన్నై ఎయిర్‌పోర్టు లో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడుతోంది. విదేశాల నుంచి భారీగా రావడంతో భద్రతను కట్టుదిట్టం చేశారు . ఈ బెదిరింపుల వెనుక డ్రగ్స్ ముఠాల ప్రమేయం ఉండవచ్చని భావిస్తున్నారు. అయినా అధికారులు వాళ్ల పనిలో వాళ్లు నిమగ్నమయ్యారు. ఈ మధ్యకాలంలో ఢిల్లీలో కూడా ఇలాంటి హడావుడి మొదలైంది. సరిగ్గా వారం కిందట ఢిల్లీ నార్త్ బ్లాక్‌లో ఉన్న హోంమంత్రి కార్యాలయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. అధికారులు డాగ్ స్క్వాడ్, డిస్పోజల్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అంతేకాదు ఢిల్లీలోని ముఖ్యమైన స్కూల్స్, ఆసుపత్రులకు ఆ తరహా బెదిరింపులు వచ్చాయి. ఎవరు, ఎక్కడ నుంచి పంపిస్తున్నారనేది మాత్రం తెలియరాలేదు.



# కాంగ్రెస్ 40 సీట్లు దాటదు..



ఒడిశా అసెంబ్లీలో కమలదళం 75 స్థానాలు గెల్చుకుంటుందని అంచనా వేశారు. ఆ రాష్ట్రంలో 16-17 ఎంపీ సీట్లను తమ ఖాతాలో వేసుకుంటామని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 17, పశ్చిమ బెంగాల్‌లో 24-32 లోక్‌సభ స్థానాలు ఎన్డీయేకు దక్కుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. యూసీసీని అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యతను రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల భుజస్కంధాలపై ఉంచారని షా పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్ నిర్దేశిరచిన మూలసూత్రాల్లో యూసీసీ కూడా ఉందని చెప్పారు. తమ సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక.. అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి వచ్చే ఐదేళ్లలో దాన్ని అమల్లోకి తీసుకొస్తుందని స్పష్టం చేశారు. సాయుధ బలగాల్లో నియామకం కోసం మోదీ సర్కారు తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. అగ్నిపథ్ కంటే ఆకర్షణీయ పథకం యువతకు ఇంకొకటి ఉండదన్నారు. నాలుగేళ్ల సర్వీసు అనంతరం పదవీవిరమణ పొందే అగ్నివీర్‌లకు రిజర్వేషన్ కారణంగా కేంద్ర సాయుధ పోలీసు దళాల్లో ఉద్యోగావకాశాలు 7.5 రెట్లు అధికంగా ఉంటాయని తెలిపారు. అగ్నిపథ్‌ను సరిగా అర్థం చేసుకోకుండా.. దాన్ని రద్దు చేస్తామని హామీ ఇస్తున్న రాహుల్‌గాంధీని చూస్తుంటే జాలేస్తోందన్నారు. ఏకీకృత వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని తీసుకొస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇస్తోందని షా తెలిపారు. ధనవంతులు ఉపయోగించే విలాస వస్తువులపై, పేదలు వాడే సరకులపై ఒకే పన్ను రేటును అమల్లోకి తీసుకురావడం ఎలా సముచితమని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో తామేమీ మతం ఆధారిత ప్రచారం చేయడం లేదని షా స్పష్టం చేశారు. ఒకవేళ ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడటం, ఆర్టికల్-370 రద్దును చూపుతూ ఓట్లు అడగడం, యూసీసీని అమలు చేస్తామని చెప్పడం మతం ఆధారిత ప్రచార కార్యకలాపాలే అయితే.. భాజపా అలాంటి ప్రచారం చేసిందని, ఇకముందూ కొనసాగిస్తుందని స్పష్టంచేశారు. ఈవీఎంలు, పోల్ డేటాకు సంబంధించి ఈసీపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. భాజపా ఓడిపోయిన తెలంగాణ, కర్నాటక హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లోనూ ఇప్పుడు అనుసరించిన విధానాలనే ఈసీ అనుసరించిన సంగతిని గుర్తుచేశారు. ఓటమిని ముందుగానే గ్రహించి.. రాహుల్ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకే పోలింగ్ విధానంపై కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తుతోందంటూ ఎద్దేవా చేశారు. దేశంలో నక్సలిజం సమస్య అంతమవుతుందని షా ఉద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తప్ప మరెక్కడా మావోయిస్టులు లేరని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఈసారి వేర్పాటువాదులు కూడా అత్యధికంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని షా అన్నారు. అక్కడ పోలింగ్ ప్రశాంతంగా ముగియడం మోదీ ప్రభుత్వం సాధించిన విధానపరమైన విజయమని పేర్కొన్నారు.

# విచారణకు సహకరిస్తా.. రేవణ్ణ

హాజరుకానున్నట్లు ప్రజ్వల్ రేవణ్ణ తెలిపారు. 'నన్ను తప్పుపట్టవద్దు, 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతాను, సహకరిస్తాను. న్యాయవ్యవస్థను నమ్ముతాను, ఇవి నాపై తప్పుడు కేసులు. చట్టాన్ని నమ్ముతున్నాను' అని ఓ మీడియాతో చెప్పినట్లు సమాచారం. జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు అయిన 33 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణ.. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన పలు సందర్భాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పలువురి మహిళలను లైంగికంగా వేధించిన పలు వీడియోలు బయటకు రావడంతో ఏప్రిల్ 26న అతను దేశం విడిచి వెళ్లిపోయాడు. కాగా.. ఈ ఆరోపణలను రేవణ్ణ 'రాజకీయ కుట్ర' అని పేర్కొన్నాడు. తాను డిప్రెషన్?లో ఉన్నానని.. తన ఆచూకీ చెప్పనందుకు పార్టీ కార్యకర్తలకు ప్రజ్వల్ రేవణ్ణ క్షమాపణలు చెప్పారు. ప్రజ్వల్ విదేశాలకు పరారై నెల రోజులైంది. ఇప్పటి వరకు అతని ఆచూకీని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ ఫోర్స్ గుర్తించలేకపోయింది. నాలుగు సార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ బహిరంగ విన్నపాలు చేశారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రారంభం

## పోలింగ్ కేంద్రాల్లో బారులుతీరిన గ్రాడ్యుయేట్లు

## సూర్యాపేటలో ఓటేసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

వరంగల్,మే27 (ప్రజా మంటలు):

వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పోలింగ్ ఉదయం 8 గంటలకే ప్రారంభమైంది. అన్ని చోట్ల ఎలాంటి సమస్యలూ లేకుండా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ కొనసాగనుంది. జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఖఖమ్మం నగరంలో 57 పోలింగ్ కేంద్రాలున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కోసం 129 బ్యాలెట్ బాక్సులను అధికారులు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పక్రియ నిర్వహిస్తున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు తరలింపునకు అధికారులు ఏర్నాట్లు చేసారు. 12 జిల్లాల్లో ఈ పోలింగ్ కొనసాగుతోంది. బ్యాలెట్ ద్వారా పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం ఓటర్లు 4,63,839, 605 కాగా.. పోలింగ్ కేంద్రాలు, 807 బ్యాలెట్ బాక్సులున్నాయి. పురుష ఓటర్లు...2 లక్షల 88 వేల 189 మంది, మహిళలు లక్ష 75 వేల 645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. 'ఖమ్మం ? నల్లగొండ ? వరంగల్' పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మొత్తం



34 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రాడ్యుయేట్స్ ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం అధికారులు మొత్తం 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిధిలోని 4,63,839 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు. ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.


# రాయల వెంకట శేషగిరిరావుకు ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి

ఖమ్మం టౌన్, మే 27 (ప్రజా మంటలు):



డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశ దిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామనాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన పార్టీకి ప్రజలకు చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో పని చేసినప్పటి నుంచి రాయలతో తనకున్న అనుబంధాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. రాయల నిబద్ధత గల రాజకీయ నాయకుడని కొని యాడారు. వివిధ పదవుల ద్వారా రాయల ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి ఎంతో ఎవ చేసి, తనదైన ముద్ర వేశారని అన్నారు. రాయల పార్టీకి ఎనలేని సేవలు అందిం చారని అన్నారు. ఎల్లప్పుడు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని కార్య కర్తలకు సూచించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీలో చేరి.వివిధ పదవుల ద్వారా రాయల శేషగిరిరావు ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. చనిపోయేంత వరకు రైతు పక్షపాతిగా ఉంటూ రైతాంగ సమస్యలపై అలుపెరగనిపోరాటం చేశారని, రైతుల కోసం ఎంతో శ్రమించారని చెప్పారు. టీడీపీలో ఉన్న ప్పుడు తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షునిగా రైతుల కోసం పాటుపడ్డారని చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్ గా పని చేశారన్నారు. తర్వాత 2019 నుంచి 2023 వరకుడీసీఎంఎస్ చైర్మన్ గా పని చేసి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన నేత రాయల అనినామ కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆధ్యాంతం శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు నామ నాగేశ్వ రరావు పేర్కొన్నారు. శేషగిరిరావు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియల్లో స్వయంగా పాడె మోసి, కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే..

# ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉండాలి






ఖమ్మం టౌన్, మే 27 (ప్రజా మంటలు):

లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు గ్యానేష్ కుమార్, డా. సుక్ భీర్ సింగ్ సందు లతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, ఖమ్మం నూతన కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంచి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ఇవిఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివిప్యాట్ లెక్కింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తొలిసారి 76k భారీ లాభాల్లోకి

## ఆఖర్లో లాభాలన్నీ ఆవిరి

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం ఆసియా మార్కెట్ నుంచి సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు..ఇంట్రాడేలో భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలో రెండు ప్రధాన సూచీలు సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడిన సెన్సెక్స్.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో లాభాలన్నీ కోల్పోయి ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ 22,900 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 75,655.46 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,009.68 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను నమోదు చేసింది. చివరికి 19.89 పాయింట్ల నష్టంతో 75,390.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 24.65 పాయింట్లు కోల్పోయి 22,932.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.13గా ఉంది. సెన్సెక్స్‌లో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ షేర్లు లాభపడగా.. విప్రో, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ చమురు ధర 82.62 వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 2345.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# పాన్ కార్డు మోసాలకు ఇలా చెక్ పెట్టండి!

బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతా తెరవాలన్నా.. పన్ను రిటర్నులు దాఖలు చేయాలన్నా అవసరమయ్యే ముఖ్యమైన డాక్యుమెంట్ శాశ్వత ఖాతా సంఖ్య (పాన్). అయితే, ఈ పాన్ కార్డు నంబర్‌ను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అనేక మోసాలు చేస్తున్నారు. అనేక వెబ్‌సైట్స్‌కు పాన్ కార్డు సమాచారం అవసరం కాబట్టి, మోసగాళ్లు నంబర్‌ను పొందడం, నేరాలకు పాల్పడడం పెరుగుతోంది.




**పాన్ కార్డు**

ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ పత్రాన్ని పొందొచ్చు. పాన్ కార్డు అనేది 10 అంకెల ప్రత్యేక గుర్తింపు ఆల్ఫాన్యూమరిక్ నంబర్. దీన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా పన్ను చెల్లించే వ్యక్తులు, సంస్థలు పాన్‌ను తప్పక కలిగి ఉండాలి. భారత ప్రభుత్వం జారీ చేసిన ఈ ముఖ్యమైన పత్రాన్ని.. ఆదాయపు పన్ను శాఖ పన్ను చెల్లింపుదారుడిని గుర్తించడానికి, వారి డబ్బుకు సంబంధించిన ఇన్‌ఫ్లో/అవుట్‌ఫ్లోను ట్రాక్ చేయడానికి ఉపయోగిస్తుంది. కాబట్టి, ఒక వ్యక్తికి సంబంధించిన అన్ని ఆర్థిక లావాదేవీలు, పన్ను వివరాలను పాన్ కార్డు నంబరు ఉపయోగించి ట్రాక్ చేయొచ్చు.

**పాన్ నంబర్ చోరీ**

చాలా మంది ఈ కార్డును తమ గుర్తింపు రుజువుగా కూడా ఉపయోగిస్తున్నారు. ఇలాంటి చోట్ల ఎక్కువగా పాన్ కార్డు నంబర్లను మోసగాళ్లు చోరీ చేస్తున్నారు. భారత్‌లో అనేక ప్రముఖుల పాన్ నంబర్లను ఉపయోగించి, స్కామర్లు మోసాలకు పాల్పడిన సందర్భాలు ఇప్పటికే చాలానే నమోదయ్యాయి. మోసగాళ్లు, సైబర్ నేరస్థులు పాన్ కార్డు వివరాలను పొందడానికి స్కిమ్మింగ్, విషింగ్, ఫిషింగ్ వంటి విభిన్న పద్ధతులను ఉపయోగిస్తారు. దీంతో చాలా మంది మోసాలకు గురవుతున్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ గుర్తింపు పత్రాలు, డిజిటల్ లావాదేవీలతో బిల్లులు చెల్లించడం, టికెట్లు బుక్ చేసుకోవడం, రుణాల కోసం దరఖాస్తు చేయడం వంటి రోజువారీ కార్యకలపాలు సులభతరం అయ్యాయి. కానీ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ వినియోగంతో ఐడెంటీ చోరీ, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయి. కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ పాన్ కార్డును ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉపయోగించడం, కీలకమైన సమాచారాన్ని రక్షించుకోవడం చాలా అవసరం.

**పాన్ నంబర్ దుర్వినియోగం**

హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు వారి ప్రయోజనం కోసం, ఇతరులు ఉపయోగించే వివరాల కోసం నిరంతరం వెతుకుతారు. పాన్ కార్డులు ఒక వ్యక్తికి సంబంధించిన పేరు, పుట్టిన తేదీ, ఫ్రోటోగ్రాఫ్, పాన్ నంబరు, సంతకం వంటి కీలకమైన సున్నితమైన సమాచారాన్ని కలిగి ఉంటాయి. ఈ వ్యక్తిగత సమాచారం మోసగాళ్లకు అందుబాటులో ఉంటే, అది వివిధ మార్గాల్లో దుర్వినియోగం కావచ్చు. వారు మీ పేరు మీద కొత్తగా బ్యాంకు ఖాతాను తెరవడానికి, ఆ ఖాతా నుంచి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిర్వహించడానికి పాన్ కార్డును ఉపయోగించవచ్చు. రుణాలు, క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేయడానికి మోసగాళ్లు పాన్ నంబర్‌ను ఉపయోగించవచ్చు. ఆ తర్వాత రుణం చెల్లించకుండా మిమ్మల్ని బాధ్యులుగా చేయొచ్చు.

**ఎలా తనిఖీ చేయాలి?**

పాన్ కార్డు మోసం అనేది ఏదైనా ఆర్థిక, సాధారణ నేర కార్యకలాపాల కోసం దానిని దుర్వినియోగం చేయడాన్ని సూచిస్తుంది. ఏదైనా మోసం నుంచి తప్పించుకోవడానికి మీ పాన్ కార్డుకు సంబంధించిన ప్రామాణికతను ధ్రువీకరించడం చాలా ముఖ్యం. %చీణఖా%, భారత ఆదాయపు పన్ను శాఖ వంటి అధికారిక వెబ్‌సైట్స్‌ను సందర్శించడం ద్వారా పాన్ కార్డు చెల్లుబాటును ధ్రువీకరించవచ్చు. మీ క్రెడిట్ స్కోరును తనిఖీ చేయడం ద్వారా ఎవరైనా మీ పాన్ కార్డు నంబరును దుర్వినియోగం చేస్తున్నారో లేదా కూడా మీరు గుర్తించవచ్చు. మీ క్రెడిట్ స్కోరును పర్యవేక్షించడం వల్ల మీరు తీసుకోని (ఏవైనా) అనధికార రుణాలను చూడొచ్చు. మీ క్రెడిట్ స్కోరు/రిపోర్ట్‌లో ఏవైనా మార్పులను కనుగొంటే, మీ వివరాలను ఎవరైనా ఉపయోగించారని అర్థం.

పాన్ కార్డులో ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు జరగకుండా చూసుకోవడానికి మీ బ్యాంకు ఖాతా, ఆర్థిక లావాదేవీలపై నిఘా ఉంచండి. మీరు చేయని ఏదైనా లావాదేవీని తెలుసుకోవడానికి లేదా నివేదించడానికి మీ క్రెడిట్ స్కోరు, ఆదాయపు పన్ను ఫారం 26%ూ% తనిఖీ చేస్తూ ఉండండి. ఈ ఫారం మీ పాన్ నంబరును ఉపయోగించి నిర్వహించే అన్ని లావాదేవీలను కలిగి ఉంటుంది. ఏవైనా వ్యత్యాసాలు ఉంటే, వాటిని సులభంగా ధ్రువీకరించవచ్చు. సిబిల్ వెబ్‌సైట్‌ను ఉపయోగించి మీ క్రెడిట్ స్కోరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయండి. మీకు తెలియని క్రెడిట్ కార్డు లేదా మీ పేరుతో తెరిచిన రుణాలు లేవని నిర్ధరించుకోండి.

**మోసాల రకాలు**

పాన్ కార్డు నంబరుతో మోసగాళ్లు మీ వివరాలను ఉపయోగించుకునే కొన్ని మార్గాలు ఇలా ఉంటాయి..

మోసగాళ్లు హొటల్‌లో అద్దెకు గదులను తీసుకునేటప్పుడు నకిలీ/చోరీ చేసిన పాన్ కార్డు వివరాలను ఉపయోగిస్తారు. వాహనాలను కూడా అద్దెకు తీసుకోవచ్చు. హొటల్ గదిలో ఏదైనా తప్పు జరిగితే పోలీసులు ముందుగా ఐడీలను తనిఖీ చేస్తారు. దీనివల్ల అసలు పాన్ కార్డుదారుడు కేసులో ఇరుక్కుంటారు.

వినియోగదారులు నిర్దిష్ట మొత్తానికి మించి బంగారాన్ని కొనుగోలు చేస్తే, పాన్ కార్డు సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలి. మోసగాళ్లు ఈ సమాచారాన్ని అందించడానికి చోరీ చేసిన పాన్ కార్డులను ఉపయోగించవచ్చు. ఏదైనా పాన్ కార్డు దుర్వినియోగం జరిగితే, ఐటీ విభాగం మిమ్మల్ని విచారణకు పిలవొచ్చు.

ఎవరైనా మోసగాడు మీ పాన్ కార్డు వివరాలను చోరీ చేసి, వివిధ ఆర్థిక సంస్థల వద్ద రుణాలు తీసుకోవచ్చు. అలాగే, క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది వివిధ ఆర్థిక మోసాలకు దారితీస్తుంది. తర్వాత అప్పు అసలు పాన్ కార్డుదారుడిపై పడుతుంది.

పాన్ కార్డు చోరీ చేసి ఆ నంబర్‌తో కొత్తగా బ్యాంకు ఖాతాను తెరవొచ్చు. తద్వారా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు, లావాదేవీలకు పాల్పడి తే అసలు కార్డుదారుడికి ఇబ్బందులు రావచ్చు.

**పాన్ చోరీ నివారణ..**

అనేక లావాదేవీలకు మీ పాన్ కార్డు నంబరును అందించడం తప్పనిసరి. అయితే, కార్డు వివరాలను షేర్ చేయడంలో జాగ్రత్తగా ఉండాలి. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో మీ కీలకమైన పాన్ కార్డు సమాచారాన్ని సాధారణంగా షేర్ చేసుకోవడం కూడా స్కామ్‌లకు దారితీయొచ్చు. మీ పాన్ కార్డు వివరాలను ప్రతి చోటా నమోదు చేయొద్దు. ప్రభుత్వం గుర్తించని క్రెడిట్ కార్డు లేదా లోన్ కంపారిజన్ సైట్స్ వంటి తెలియని వెబ్‌సైట్స్‌లో వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దు. చాలా నకిలీ వెబ్‌సైట్లు ఆన్‌లైన్‌లో ఉన్నాయి కాబట్టి, ఏదైనా వెబ్‌సైట్‌లో వివరాలను తెలిపేటప్పుడు ఆ వెబ్‌సైట్‌కు సంబంధించిన ప్రామాణికతను ధ్రువీకరించాలి. మీరు మీ పాన్ కార్డు ఫోటో కాపీలను జిరాక్స్ సెంటర్ వద్ద తీసుకుంటే అప్రమత్తంగా ఉండి ప్రతి కాపీని మీ వద్ద భద్రపరచుకోండి.

మీ పాన్ కార్డును ఐడీ ప్రూఫ్‌గా ఇవ్వడాన్ని నివారించాలి. గుర్తింపు రుజువు పత్రం ఇవ్వాల్సి వస్తే పాన్ కాకుండా ఏదైనా ఇతర పత్రాలను.. అంటే, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు లాంటి వాటిని ఉపయోగించాలి. పాన్ కార్డు సమాచారాన్ని మీ మొబైల్ ఫోన్‌లో ఉంచొద్దు. ఆన్‌లైన్ పోర్టల్స్‌లో మీ పూర్తి పేరు, పుట్టిన తేదీని నమోదు చేయొద్దు. ఎందుకంటే, సైబర్ నేరగాళ్లు ఈ వివరాలను ఆదాయపు పన్ను వెబ్‌సైట్‌లో మీ పాన్ కార్డు నంబరును కనుగొనడానికి ఉపయోగించవచ్చు. ఎల్లప్పుడూ ఒరిజినల్ పాన్ కార్డు, ఫోటోకాపీలు రెండింటినీ సురక్షితంగా భద్రపరచుకోవాలి. మీ పాన్ కార్డు వివరాలను అనధికార సైట్స్/వ్యక్తులతో షేర్ చేయొద్దు. అధీకృత సంస్థలు, వ్యక్తులతో పంచుకోవడం సురక్షితం.

**కార్డు డీయాక్టివేట్/ ఫిర్యాదు**

వ్యక్తులు తమ కార్డులను కోల్పోవడం లేదా ఏదైనా తప్పిదం వల్ల స్కామర్ల దుర్వినియోగంతో చాలా రకాల పాన్ కార్డు మోసాలు జరుగుతుంటాయి. కాబట్టి, మీ పేరుపై బహుళ కార్డులు ఉన్నట్లయితే, మీ స్థానిక ఆదాయపు పన్ను అసెసింగ్ అధికారిని సందర్శించడం ద్వారా కార్డును డీయాక్టివేట్ చేయించవచ్చు. ఇంకా 1930 నంబరుకు డయల్ చేయడం ద్వారా వెంటనే ఫిర్యాదును నమోదు చేయొచ్చు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌ను సంప్రదించొచ్చు.

# కొండచరియల ప్రమాదంలో 2,000 మంది సజీవ సమాధి



పాపువా న్యూగినీలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో సజీవ సమాధి అయిన వారి సంఖ్య భారీగా పెరిగి వేలకు చేరింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వం ఐరాసకు వెల్లడించింది. "కొండచరియలు విరిగి పడిన ఘటనలో 2,000 మంది ప్రజలు సజీవ సమాధి అయ్యారు" అని ఆ దేశంలోని నేషనల్ డిజాస్టర్ సెంటర్‌నుంచి ఐరాస ఆఫీస్‌కు సమాచారం వెళ్లింది. ఈ మేరకు సోమవారం ఉదయం లేఖను ఆ కార్యాలయానికి పంపింది. దాదాపు 200 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ బీభత్సం సంభవించింది. కొన్ని చోట్ల 8 మీటర్ల ఎత్తున శిథిలాలు కుప్పలు పడినట్లు తెలుస్తోంది. ఇప్పటికీ చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో.. శిథిలాల కిందే ఉండిపోయిన క్షతగాత్రుల ప్రాణాలకు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలకు సవాల్‌గా మారింది. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సైన్యం, ఇతర బృందాలను కూడా సిద్ధం చేస్తున్నారు. మిత్రదేశాలు అందించే సాయాన్ని డిజాస్టర్ సెంటర్ ద్వారా సమన్వయం చేసుకొంటామని అక్కడి ప్రభుత్వం పేర్కొంది. శుక్రవారం తెల్లవారుజామున ఈ దేశంలోని ఎంగా ప్రావిన్స్‌లోని యంబాలి గ్రామంపై మౌంట్ ముంగాల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దెబ్బకు ఆ ప్రావిన్స్‌లో చాలా ప్రాంతాలు తుడిచి పెట్టుకు పోయాయి. తొలుత పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయని భావించారు. కానీ, భారీ భవనాలు, పంటలు కూడా వీటి కింద చిక్కుకుపోయినట్లు తేలింది. ఈ ప్రమాదం ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. పోర్గెర మైన్‌కు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి ఈ ఘటనలో తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



## ఆ విషయాల్లో ఇద్దరమూ ఒక్కటే.. రిషి దంపతుల ఆసక్తికర పోస్ట్

మరికొన్ని రోజుల్లో బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశ ప్రధానమంత్రి రిషి సునాక్ దంపతులు కీలక విషయాలు వెల్లడించారు. ఇద్దరి అభిరుచులకు సంబంధించి అనేకమంది అడిగే ప్రశ్నలను ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. దాంపత్య జీవితంలో వారి అభిరుచులు, పనిపట్ల నిబద్ధత, తాము అనుసరించే మానవ విలువల గురించి అందులో వివరించారు. "మేమిద్దరం కలిసి ఎక్కడికి వెళ్లినా ఇతరుల నుంచి ఎదురయ్యే మొదటి ప్రశ్న.. మీలో కామన్‌గా కనిపించే విషయం ఏంటి? అని. దాంపత్య జీవితంలో కలిసి సినిమాలు చూడడం, నచ్చిన ఆహారాన్ని తినడం మాత్రమే కాదు. అంతకన్నా ముఖ్యమైన విషయం ఉంది. అదే విలువలను పంచుకోవడం. జీవితంలో ఏ స్థాయిలో ఉండాలో మన కష్టమే నిర్ణయిస్తుంది. దాన్నే మేమిద్దరం విశ్వసిస్తాం. ఏదైనా సాధించాలంటే మాత్రం సాహసోపేతమైన నిర్ణయాలు అవసరమనే విషయంలోనూ ఇద్దరిదీ ఒకటే మాట. దాని ఫలితంగా మనకంటే మెరుగైన ప్రపంచాన్ని మన పిల్లలు వారసత్వంగా పొందుతారని మా విశ్వాసం. ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవడం అనే విలువలను వారికి పంచుతున్నాం" అని పోస్టు పెట్టారు. రిషి, అక్షతా సంయుక్తంగా పెట్టిన ఈ పోస్టుకు తమ ఫొటోను జత చేశారు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దాంపత్య జీవితంలో పాటిస్తున్న విలువలు, సహకారం, భవిష్యత్తుపై వారికి ఉన్న నిబద్ధత, ముందుచూపుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదిలాఉండగా.. జులై 4న ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో భర్త సునాక్‌కు పూర్తి మద్దతుగా నిలుస్తానని అక్షతా వెల్లడించారు. తాజాగా వీరిద్దరూ పెట్టిన పోస్టు అందరినీ ఆకట్టుకుంటోంది.

# ఇంట్లో తోట బిఆరోగ్యాల పంట

ఆదివారం సెలవు రోజు కావడంతో కమల్ టివి చూస్తున్నాడు. కూరగాయల మొక్కల పైన రసాయనాలను పిచికారి చేస్తున్నారని, వాటి నుండి వచ్చే కాయగూరలను మనం తినడం వలన మనిషి జీర్ణ వ్యవస్థ పైన తీవ్ర ప్రభావం చూపుతు%శీ%ది .కాబట్టి సేంద్రియ పద్ధతిలో అందించిన కూరగాయలను వాడినట్లయితే ఆరోగ్యంగా ఉంటారని" టీవీలో వచ్చిన వార్తను చూశాడు కమల్. తీవ్రంగా ఆలోచించాడు. వెంటనే తన అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి తాతయ్య దగ్గరికి వెళ్లి టీవీలో వచ్చిన వార్త గురించి చెప్పాడు.

తాతయ్య "ఒరేయ్ కమల్ నిజమే మోతాదుకు మించి రసాయనాలు చల్లడం ద్వారా చెట్లు వాటిని పీల్చుకొని మనకు అందించిన వాటి ఫలాలు కాయ గూరలను మనం తినడం వలన మన శరీరంలోకి ప్రవేశించిన రసాయనాలతో అంతుచిక్కని రోగాలు రావడం పరిపాటి అయింది. ముఖ్యంగా నరాల బలహీనత వెంట్రుకలు పండిపోవడం కాళ్లు చేతులు విపరీతంగా లాగడం ఈ మధ్య చాలా ఎక్కువ అయ్యాయి ఒకప్పుడు మేము ఎలాంటి రసాయనాలు చల్లకుండా వ్యవసాయాన్ని చేసేవాళ్ళ%శీ%. అప్పుడు అందరం చాలా ఆరోగ్యంగా ఉండే వాళ్ళం .కానీ ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చింది" అని చెప్పగానే కమల్ ఒక ఉపాయాన్ని ఆలోచించాడు , తాతయ్యకు తన ఉపాయం చెప్పగానే తాతయ్య సరేనన్నాడు.






## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

తన ఇంటి పరిసరాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని చదును చేసి , రెండు మడులను సిద్ధం చేశాడు. రకరకాల కూరగాయల విత్తనాలను చల్లాడు. అందులో పశువుల పేడ, మేక పెంట, ఇంట్లో వ్యర్థ పదార్థాలను కుళ్ల పెట్టి, తద్వారా వచ్చిన ఎరువును మడులలో చల్లాడు. ఇంట్లో నుండి వచ్చే వ్యర్థమైన నీటిని కాలువ ద్వార మళ్ళించాడు. వారం రోజుల్లో విత్తనాలు మొలకెత్తాయి. ఇది చూసిన కమల్ చాలా సంతోషించాడు.
ఇరవై రోజుల్లో రకరకాల ఆకుకూరలు కాయగూరలు తెంపి వాళ్ళ అమ్మకు అందించేవాడు. చక్కటి రుచికరమైన తాజా కూరగాయల రోజు వలన వారి కుటుంబ సభ్యులందరికీ కూడా ఆరోగ్యంగా ఉన్నారు. ఇదే విషయాన్ని పాఠశాలలో ఉపాధ్యాయులతో తన స్నేహితులతో చెప్పాడు .వారందరూ కూడా కమల్ మాదిరిగానే "మన ఇంటి దగ్గర ఉన్న ఖాళీ ప్రదేశంలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలను సాగు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కమల్ చేసిన మంచి పనికి వాళ్ల తాతయ్య అభినందించాడు.

నీతి: రసాయనాలు వాడ వద్దు బిసేంద్రీయ ఎరువులే ముద్దు

యాడవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట, 9441762105



## పోలీస్ గ్రీవెన్స్ డేకు ఆరు ఫిర్యాదులు

### జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి (ప్రజామంటలు):
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన అర్జిలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. భార్యాభర్తల తగాదాల వల్ల సమస్యలు పెరిగి కుటుంబం విడిపోతుందని, పిల్లలు మంచి భవిష్యత్తును కోల్పోతారని, సమాజంలో గౌరవం తగ్గుతుంది కావున భార్యాభర్తలు సమస్యలను అధిగమించి మంచి తల్లిదండ్రులుగా ఉండాలని కోరారు.

# విభజనతో సాధించిందేమిటి ...?


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి తీసుకుంటే శూన్యమనే చెప్పాలి. రెండుగా విడిపోయిన రాస్ట్రాలపై ఆర్థిక భారం భారీగా పడింది. ఇరు రాష్ట్రాల్లో కొత్తంగా ఇద్దరేసి ఇసెంలు ఏర్పడడం మినహా ఒరిగేందేమీ లేదు. దీనికితోడు రెండు రాష్ట్రాల్లో అవినీతి విపరీతంగా పెరిగి ప్రజలకు భారంగా మారింది. తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేశారు. ఇకపోతే జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తి కావస్తున్నా ..కేంద్రం ఒక్కటంటే ఒక్క హామీని గట్టిగా నెరవేర్చలేదు. సరికదా లక్షల కోట్లు ఇచ్చామని లెక్కలు చెబుతోంది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రలను తమ రాజకీయ, ఆర్థిక వనరుగా ఇరు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు ఉపయోగించుకున్నారు. వారు మత్రమే ఆర్థికంగా బాగు పడ్డారు. ప్రజలు చితికి పోయారు. రాష్ట్రాలు ఆర్థికంగా చితికి పోయాయి. ఇదీ విభజన గురించి క్లుప్తంగా చెప్పుకుంటే వచ్చే..సమాధానం. ఇకపోతే రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇచ్చిన విభజన హామీలకు జూన్ 2తో గడువు తీరనుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం కానుంది. అక్కడ ఎపికి చెందిన భవనాలనూ తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలోనే సాధారణ పరిపాలనశాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి గడువు తీరనున్న తేదీ దగ్గరపడుతున్నా 9, 10 షెడ్యూలులోని ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎపి భవన్, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా తేల్చలేదు. కొన్ని భవనాలను కొలతలు తీసి, సరిహద్దులు నిర్ణయించినా పూర్తి కేటాయింపులు జరగలేదు. రాజధాని అంశాన్ని తేల్చకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు హైదరాబాద్, విజయవాడ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల కొన్ని కార్యాలయా లను కర్నూలులో ఏర్పాటు చేసినా ఆర్థికపరమైన అంశాలపై క్లారిటీ రాలేదు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండో తేదీతోనే విభజన చట్టాన్ని ముగించేస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందాకా ఆగుతారా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యుత్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా విభజన హామీల అంశాన్ని పూర్తి చేస్తారా? లేక కోర్టు కేసు తేలే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు ఎపికి చెందిన ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ నుండి అక్కడకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. మూడేళ్ల క్రితం దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఒకట్రెండు రోజుల్లో ఉద్యోగుల మార్పిడి ఒప్పందం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో అక్కడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీంతో ఆ అంశం పెండింగులో ఉంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్ల అంశం ఇంకా తేల్చలేదు. దీనిపై సిఎం జగన్ గానీ, గత సిఎం చంద్రబాబు గానీ పూర్తిగా తేల్చకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరించారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితోపాటు, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా పదేళ్లలో పరిష్కరించు కోవాల్సి ఉన్నా ఇరు రాష్ట్రాల సిఎంలు పక్కన పెట్టేశారు. లేనిపక్షంలో పరస్పర అంశాల వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోతుంది. ఇప్పుడు ఇదో పెద్ద సమస్యగా మారింది. పెండింగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది రంగాలకు సంబంధించిన అంశాలు ఇక నుండి కేంద్ర పర్యవేక్షణలోకి వెళ్లనున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్రాకి చెందిన ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల అడ్రస్ హైదరాబాద్‌గానే ఉంది. సాయంత్రం అక్కడకు వెళ్లడం, ఉదయం ఇక్కడకు రావడం పనిగా పెట్టుకున్నారు. వ్యాపార లావాదేవీలు, కంపెనీల అడ్రస్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. కుటుంబాలు, పిల్లల చదువులు అన్నీ దాంతోనే ముడిపడి ఉన్నాయి. అమరావతి నిర్మాణం జరిగివుంటే రాజధాని సమస్య తీరేది. ప్రజలకు కడా స్పష్టత వచ్చివుండేది. రాజధాని కూడా అభివృద్ధి జరిగితే ఉపధా, ఉద్యోగావకాశాలు వచ్చివుండేవి. కానీ అలా జరగలేదు. గత పదేళ్లుగా అమరావతిపై నాన్చవేత ధోరణితో కాలక్షేపం చేశారు. అమరావతి కాకుండా జగన్ తనహయాంలో మూడు రాజధానులు అంటూ కొత్త చర్చ తెచ్చారు. దీంతో అసలు రాజధాని అన్నది లేకుండా పోయింది. జూన్ రెండు లేదా కొత్త ప్రభుత్వం వచ్చి పార్లమెంటు చేసిన ఒప్పందం ప్రకారం నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పగించేస్తే ఇప్పుడు ఎపిలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల అడ్రస్‌లన్నీ వేరే రాష్ట్రంలోనే ఉండనున్నాయి. జూన్ రెండు తరువాత ఇదే కీలక అంశంగా ముందుకు రానుంది. ఇవన్నీ తీరని సమస్యలు అయితే..కేంద్రం ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదు. ఇరు రాష్ట్రాల సిఎంలను గుప్పిట్లో పెట్టుకుని మోడీ తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిం చారు. విబజన హామీలను తుంగలో తొక్కారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, ప్రత్యేకహోదా అన్ని మంటకలిశాయి. వాటిపై ఎక్కడా ప్రస్తావన లేదు. మొన్నటి ఎన్నికల్లో కూడా ఈ అంవాలను ప్రస్తావించలేకపోయారు. ఇలా కేంద్రం తీరుతో ఇరు తెలుగు రాష్ట్రాలు కూడా భారీ నష్టపోయాయి. ఇటు సిఎంలు, అటు ప్రధాని తీరు వల్ల రాజకీయ లక్ష్యం నెరవేరింది తప్ప..ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదు. ప్రాంతీయ పార్టీలను పెట్టుకున్న కెసిఆర్, జగన్ కుటుంబాలు బాగు పడ్డాయి.. వారిని నమ్ముకున్న నేతలు, అనుయాయులు బాగు పద్దారు. కానీ రెండు రాష్ట్రాల ప్రజలు మాత్రం ఘోరంగా మోసపోయారు. విభజనతో ఏమి సాధించామో చెప్పుకోలేని వైఫల్యాలను మూటకట్టు కున్నాం.

# తెలుగు ప్రజలకు వరం సురవరం

## మే 28... సురవరం ప్రతాపరెడ్డి జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



అవి తెలుగు భాషను గుర్తించని, స్థానిక ప్రాంతీయ భాషకు విలువలేని, తెలుగు భాషలో చదువు కోవడానికి కూడా సౌకర్యాలు అంతగా లేని రోజులు. నిజాం పాలకుల నిరంకుశ పాలనలో సామాజిక చైతన్యం దాదాపు శూన్య స్థితిలో స్తబ్దంగా ఉన్న సమయం. తెలంగాణ ప్రాంతంలో అధికార భాష ఉర్దూ మాధ్యమంలో చదువులు సాగడం, ఉర్దూ లోనే ప్రభుత్వ, వ్యావహారిక కార్యక్రమాలు కొనసాగడం, చదువుకున్న వారు ఉర్దూ చదవటం ఒక హెూదా చిహ్నంగా ప్రజలు భావించే కాలం. అప్పుడు రాజభాషగా, పాలనా భాషగా, వ్యవహారభాషగా ఉర్దూ ఉండగా, ఉర్దూ భాషలోనే మీజాన్, జామీన్, రయ్యత్ పత్రికలు వచ్చేవి. అప్పటికి రెండు తెలుగు వార పత్రికలు మాత్రమే 'నీలగిరి' నల్లగొండ జిల్లా నుండి, 'తెలుగు' వరంగల్ జిల్లా నుంచి వెలువడు తుండేవి. అలాంటి నిజాం రాజ్యంలో, ప్రతికూల వాతా వరణంలో తెలుగు పత్రికని స్థాపించడమే ఓ సాహసం. ఉర్దూ, సంస్కృతం, మరాఠీ భాషలు రాజ్యమేలుతున్న నిజాం రాజ్యంలో తెలుగు సాహిత్యం నిలదొక్కు కునేందుకు 'గోలకొండ పత్రిక' బీజం వేసింది.
హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజల విజ్ఞానానికి తెలుగులో పత్రికను ప్రారంభించాలని నిశ్చయించారు. అంధకార బంధుర మైన నాటి పరిస్థితులలో గోలకొండ పత్రిక అనే చిరుదివ్వెను వెలిగించి తన బహుముఖ ప్రజ్ఞతో సంస్థలను, ఉద్యమాలను నిర్మించి, ప్రజల చైతన్యాన్ని తట్టిలేపే బృహత్తర కార్యక్రమం ప్రారంభించారు సురవరం ప్రతాపరెడ్డి. మాతృ భాషలో చదువుకొనే అవకాశాలు లేక అంతా ఉర్దూమయమై, నిజాం నిరంకుశ పరిపాలనలో, నిద్రాణ స్థితిలో ఉన్న తెలంగాణను జాగృతం చేయాలన్న సురవరం దీక్ష ఫలితమే...1926 మే 19న గోలకొండ పత్రిక ప్రారంభ నేపథ్యం. ఆ పత్రిక వారానికి రెండు మార్లు వెలువడు తుండేది. పత్రిక నిర్వహణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. జాతీయ భావాలను ధైర్యంగా ప్రచారం చేశారు. 1947 లో అది దినపత్రికగా మారింది. నిజాంను తన పత్రికలలో ఏకిపారేస్తూ దూకుడుగా వ్యవహరించేవారు సురవరం. ఒక దశలో నిజాం రాజు గోలకొండ సంపాదకీయాలకు భయపడ్డారంటే... ఆయన కలం నిజాం ను ఎంత కలవర పరిచిందో అర్థం చేసుకోవచ్చు.
పత్రిక ఆదర్శాలను గురించి వివరిస్తూ ప్రతాపరెడ్డి ఒక సంపాదకీయంలో... "మేము మా పత్రిక స్థాపన కాలం నుండియు రెండంశములు దృష్టి పథమందుంచు కొని దేశీయులకు సేవ చేయు చున్నాము. మొదటిది ఆంధ్రాభాషా సేవ, రెండవది జాతి, మత, కుల వివక్షత లేక ఆంధ్రులలో సర్వశాఖల వారి యొక్క సత్వరాభి వృద్ధికై పాటుపడుట".
ఈ ఆశయాన్ని నెరవేర్చేందుకే ప్రతాపరెడ్డి క్షణం విశ్రాంతి లేకుండా ఎనలేని కృషి చేశారు. గోలకొండ పత్రికకి సురవరమే సర్వస్వంగా ఉండేవారు. సంపాదకుడి దగ్గర నుంచి ప్రూఫ్ రీడరు వరకూ అన్ని బాధ్యతలూ నెత్తిన వేసుకుని పత్రికను నడిపించే వారు. గోలకొండ ప్రతాపరెడ్డి ప్రతిభకు అద్దం పట్టింది. తెలంగాణ ప్రజానీకాన్ని జాగృత పరచటంలో అద్భుత పాత్రను నిర్వహించింది. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి పత్రికా సంపాదకుడిగా,రచయితగా సేవలు అందించారు. ఆయన రాసిన వ్యాసాలూ, పద్యాలూ, విమర్శలూ, సంపాదకీయాలూ 1000కి మించి ఉంటాయి. ఇతర పత్రికల్లో 100కు పైగా వ్యాసాలు రాసి ఉంటారు. కథానికలూ, కవితలూ రాశారు. పత్రికలో కొన్ని శీర్షికలని స్వయంగా నిర్వహించారు. చిత్రగుప్త, భావకవి, రామ్మూర్తి, యుగపతి సింహ, సంగ్రామసింహ మొదలైన ఎన్నో మారుపేర్లతో ఆయన అసంఖ్యాక రచనలు చేశారు.
గాంధీజీ నాయకత్వంలో సాగుతున్న స్వాతంత్ర్య పోరాటం ఆయనను ఆకర్షించింది. తెలంగాణ ప్రజల దైన్యం, దారిద్ర్యం, ప్రాథమిక హక్కులను కూడా నోచుకోని దుస్థితి చూచి చలించి పోయారు. భావుకుడైన రచయితగా, సురవరం కథలు నిజాం కాలం నాటి ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించినవి.
1924లో హైదరాబాద్ లోని రెడ్డి హాస్టల్ కార్యదర్శిగా నియమితులై, ప్రతాపరెడ్డి హాస్టల్ విద్యార్థులలో క్రమశిక్షణ నెలకొల్పి వారిని చైతన్య వంతులను కావించి, నాటి కొత్వాల్ అయిన రాజా బహదూర్ ఆశీస్సులతో 1926 మే 10వ తేదీన 'గోలకొండ' పత్రికను ప్రారంభించారు. పోలీస్ చర్య వరకు ప్రతాపరెడ్డి 'గోలకొండ' పత్రికా సంపాదకులుగా పనిచేసారు. 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన మొట్టమొదటి 'ఆంధ్ర మహాసభ'కు అధ్యక్షత వహించారు. కార్యాకలాపాలన్ని తెలుగులోనే జరగాలంటూ తీర్మానం చేయించారు.
1951 లో ప్రతాపరెడ్డి పులిజాల హనుమంతరావుతో కలిసి 'ప్రజావాణి' దినపత్రికను స్థాపించి రెండేళ్ళు నడిపారు. ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి పట్ల ప్రగాఢమైన అభిమానం ఉండేది. ప్రజలలో విజ్ఞాన వికాసానికి గొప్ప రచనలు చేశారు. తెలంగాణా ప్రజల భాషనుకాని, సంస్కృతినిగాని తక్కువ చేసి మాట్లాడితే సహించేవారు కాదు. తెలంగాణలో తెలుగు కవులు లేరన్న ముడుంబ వెంకట రాఘవాచార్య వ్యాఖ్యలకు స్పందించి, 354 మంది తెలంగాణ కవుల పరిచయాలతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక'ను విడుదల చేశారు సురవరం.
అయన సేవలు అందుకొనని సంస్థ తెలంగాణలో లేదంటే అతిశయోక్తి కాదు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, వేమన ఆంధ్ర భాషా నిలయం, హిందీ ప్రచారసభ తదితర సంస్థల ప్రగతికి ఎంతో కృషి చేశారు. తెలుగు జాతికి అయన చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం ఉంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులుగా, పత్రికా సంపాదకులుగా, న్యాయవాదిగా, రచయితగా, సంఘ సంస్కర్తగా, ప్రజా ప్రతినిధిగా, చరిత్ర కారునిగా, పరిశోధకుడుగా, పండితుడుగా, క్రియాశీల ఉద్యమ కారుడుగా బహుముఖాలుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ఒక అధ్యాయం. ఆయన తెలుగు ప్రజలకు వరం..

## రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల అవగాహన సదస్సు



**గొల్లపల్లి మే 27 (ప్రజామంటలు):**
గొల్లపల్లి మండలం లోని గుంజపడుగు ఇబ్రహీంనగర్, భీమ్రాజ్ పల్లి గోవింద్ పల్లి ,అబ్బాపూర్ రాఘవపట్నం, గంగదేవిపల్లి గ్రామాలలో రైతులు విత్తనాలు కొనేటప్పుడు విత్తనాలకు సంబంధించిన రసీదు లైసెన్స్ ఉన్న విత్తన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయవలసిందిగా తెలియజేశారు తీసుకున్న రసీదు మీద విత్తన కంపెనీ పేరు రకం బ్యాచ్ నెంబర్ లాట్ నెంబర్ రేటు ఉండాలి. విత్తన తయారీ తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలి. ప్రతి విత్తన ప్యాకెట్ మీద జిఏ ఈసి నంబర్ ఉందా లేదా చూసుకోవాలి. అంతేకాకుండా దుకాణం దారులు అధిక రేట్లు తీసుకున్నట్లయితే మాకు సమాచారం అందజేయాలని తెలిపారు షాప్ యజమానిపై కఠిన చర్యలు ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఏఈవోలు అశ్విని, గంగాధర్ నాయక్, శ్రీహరి, అలేఖ్య, వంశీ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 1 లక్ష 20 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):**
జగిత్యాల పట్టణములోని టి ఆర్ నగర్ కి చెందిన వి. పోశయ్య కూతురు వి. దుర్గ గుండె సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా వార్డ్ నాయకులు ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 1లక్ష 20వేల రూపాయల ఎల్ ఓ సిని పోశయ్య కూతురు దుర్గ కుటుంబ సభ్యులకు సోమవారం జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఎల్ఓసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, కౌన్సిలర్ కూసరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే కఠిన చర్యలు

**జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**

**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):**



జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఫర్టిలైజర్ షాపులలో సోమవారం పోలీ సులు, వ్యవసాయ అధికారులు సంయుక్త తనిఖీలు చేపట్టి దుకా ణాల్లో స్టాక్, అమ్మిన రసీదులు, పలు రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి ఎస్ పి రఘుచందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీకిలు చేపట్టడం జరిగిందని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు విత్తనాలు ప్రభుత్వ ఆమోదించిన ఫర్టిలైజర్ షాపుల్లోనే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అలాగే వ్యవసాయ అధికారి నీలిమ మాట్లాడుతూ... రైతులు కొనుగోలు చేసిన విత్తనాల బ్యాగులను, రసీదులను పంటచేతుకొచ్చేంత వరకు భద్రపరచుకోవాలని రైతు లకు సూచించారు. ఈ తనిఖీల్లో జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్, ఎస్.ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో సరిపడా జీలుగ విత్తనాలు

**గీకురు రవీందర్, జడ్పీ ఫ్లోర్ లీడర్**

**చిగురుమామిడి మే 27 (ప్రజామంటలు):**



చిగురుమామిడి మండలంలో రైతులందరికి సరిపడా జీలుగ విత్తనాలు అందుబాటులో ఉంటాయని జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ రైతులకు జీలుగ విత్తనాల కొరత ఉందని వార్తలు వస్తున్న సందర్భంగా, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డితో ఆయన మాట్లాడారు. మండలంలో ఇప్పటికీ 80 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు సరఫరా అయ్యాయని, రెండు రోజుల్లో మరో 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వస్తాయని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ సరిపడా విత్తనాలను వ్యవసాయ అధికారులు సబ్సిడీ మీద పంపిణి చేస్తారన్నారు. అంతేగాక వ్యవసాయ అధికారులు పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శిక్షణ కార్యక్రమంలో ఉన్నారని, త్వరలోనే మండలంలోని అన్ని క్లస్టర్లలో ఈ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తారన్నారు.

# బుగ్గారంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

**- ప్రారంభించిన సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి - ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్**

**- పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా పని చేయాలి - అధ్యక్షుడు దూడ జీవన్**



**బుగ్గారం మే 27 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆలిండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రారంభకులు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం అని ప్రారంభకులుగా నన్ను పిలిచినందుకు ఎంతో సంతోషమని ప్రెస్ క్లబ్ బుగ్గారం వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. పాత్రికేయులు ప్రజలకు – ప్రభుత్వాలకు వారధిగా నిస్వార్ధంతో పని చేయాలన్నారు. సంఘాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా వార్తా కథనాలు ప్రచురించాలని సూచించారు. కొద్ది కాలంలోనే బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ కార్యాలయ ఏర్పాటు కు కృషి చేసిన నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన వేముల సుభాష్ మాట్లాడుతూ.... పత్రికలలో చిన్న పెద్ద అనేది ముఖ్యం కాదు వార్త ఎంత నిజాయితీగా ఉంది, ఉపయోగకరంగా ఉంది అనేది ముఖ్యం అని అన్నారు. ప్రజల సమస్యలను మా ప్రభుత్వ దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వస్తె వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ మాట్లాడుతూ.... ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు కొరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, తోటి జర్నలిస్టు మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో జర్నలిస్టులు ఉండాలనే ఉద్దేశంతో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పత్రికలు నిజాలను వాస్తవాలను ప్రజల సమస్యలను రాస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ కార్యవర్గం, సభ్యులు, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్ మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్, శ్రీ గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ నక్కరాజు, మాజీ ఎంపీటీసీ నగునూరి చిన్న రామగౌడ్, మండల అభివృద్ధి కమిటి కో-కన్వీనర్ పెద్దన వేణి రాగన్న, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని, భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

**- ఘనంగా నివాళ్లు అర్పించిన సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

**హుస్నాబాద్ మే 27 (ప్రజామంటలు):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ భార్గవపూరం నియోజకవర్గం కోహెడ మండలం భారత మాజీ ప్రధాని, భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ 61వ వర్ధంతి వేడుకలు కోహెడ మండల కేంద్రంలోని గ్రంధాలయం ఆవరణలో ప్రముఖ సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర



సాధనలో కీలక పాత్ర పోషించి, స్వతంత్ర అనంతరం దేశ పరిపాలన వ్యవస్థను ఆరంభించి తొలి ప్రధాని గా, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప ప్రధాని నెహ్రూ అని వారి కృషి ని కొనియాడారు. వారికీ భారతఅత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు వచ్చింది. వారి ఆశయాలు ఇప్పటి ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచాయని రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు చిట్యాల బాలరాజు, వెళదాండి రాజు, కుర్మ సంఘం నాయకులు యాద అశోక్ కుమార్, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాధర్ రమేష్, పవన్ కుమార్, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన తప్పనిసరి

**అదనపు ఎస్పీ వినోద్ కుమార్**





**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):**
జులై 1 తేది నుంచి అమల్లోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ అన్నారు. ఈరోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొత్త చట్టాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం. 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. అందులో బాగంగా జిల్లాలోని ఉన్న పోలీసు అదికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మనైపుణ్యాలను , కొత్త మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం. చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అదనపు ఎస్పీ క్లుప్తంగా అందరికీ వివరించారు. కొత్త చట్టాల వర్తింపు నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## విశ్వకర్మ లెజెండరీ అవార్డు అందుకున్న ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి



**గొల్లపల్లి మే 27 (ప్రజామంటలు):**
గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామం కు చెందిన కవి సూక్ష్మ కళాకారుడు సైకత శిల్పి 2014 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి కి విశ్వకర్మ లెజెండరీ అవార్డు ను సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు అందజేశారు. కళా రంగంలో విశిష్ట సేవలు అందించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఎన్నో ప్రభుత్వ అవార్డులు అందుకున్న చోళేశ్వర్ చారి కి అవార్డుకు ఎంపిక చేసి అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తెల్లోజు ఆచారి జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ పద్మశ్రీ శ్రీనివాస చారి నిర్వాహకులు విశ్వనాథుల పుష్పగిరితెలంగాణ తల్లి శిల్పి బి.వి.ఆర్ చారి తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గాజోజు నాగభూషణం ,కవిత్రీ లలిత వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. చోళేశ్వర్ చారి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు ను అందజేసిన విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,నా కళను గుర్తించిన కూలబంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో మరింత కళా రంగంలో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని ఈ అవార్డు తీసుకోవడం ద్వారా మరింత బాధ్యత పెరిగింది అనితెలిపారు. జగిత్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు టీవీ సత్యం కరీంనగర్ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీరామోజు రవీంద్ర చారి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, రాఘవపట్నం గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## బీరన్న కామారతీ కల్యాణ మహోత్సవ పట్నాలు

**పాల్గొన్న వొడితల ప్రణవ్ రావు**



**ఇల్లందకుంట మే 27 (ప్రజామంటలు):**
మల్యాల-లక్ష్మాజీపల్లి గ్రామంలో శ్రీ బీరన్న కామరతి కల్యాణ మహొత్సవం పట్నాల కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని బీరన్న దేవున్ని దర్శించుకొని వర్షాలు బాగా పడి, అందరూ అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో బాగుండాలని కోరారు. ఆయనతో మల్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురుకుంట్ల స్వామి, సోషల్ మీడియా సికే దిలీప్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ మహొత్సవంలో పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూమిని కాపాడాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు వినతి



**జమ్మికుంట మే 27 (ప్రజామంటలు):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలోని సర్వేనెంబర్ 368 శిఖం 33 గుంటల కుంట భూమి ఉండగా మధ్యలో నుండి 1965లో ఆర్ఎంబి రోడ్డు జమ్మికుంట నుండి వావిలాల ఆర్ఎంబి రోడ్డు నిర్మాణం జరిగినది. అప్పటినుండి కుంటలో నీరు లేకుండా ఉండడం లేదు. బొందలు బొందలుగా ఉండి ఇట్టి ప్రభుత్వ భూమి రోడ్డుకు రెండు వైపులా ఉండగా మెయిన్ రోడ్డు భూమి అయినది ఇట్టి భూమి పక్కన అనధికారికంగా లేఅవుట్ లేకుండా ఇల్లు స్థలం కోసం గజం 20 వేల రూపాయల చొప్పున గుంట 24 లక్షలు అమ్ముతున్నారు. ఇట్టి భూమి పక్కన 33 గుంటల ప్రభుత్వ భూమిపై కన్ను పడింది. ఎవరికి వారే చదును చేసుకుంటున్నారు. హద్దులను చెరిపి వేస్తూ అతి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిలో ఒకరు గొడుగు సారయ్య. (తండ్రి: చిన రాజయ్య) మే 25న టిప్పర్లతో మొరం పోసి భూమిని ఆక్రమించుకోవడం జరిగినది. అట్టి భూమిలో చదును చేశాడు. అట్టి శిఖం భూమి విలువ మార్కెట్ ప్రకారం 8 కోట్ల విలువ చేస్తుందని అన్నారు. ఇట్టి విషయాన్ని జమ్మికుంట తహసిల్దార్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగినది. తహసిల్దార్ కనీసం పట్టించుకోలేదని కావున ఇప్పటికైనా ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ 33 గుంటల భూమిని హద్దులు పెట్టి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ప్రజలుమనవి చేయుచున్నారు.

# జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. పి. శ్రీధర్ పై
# పోలీసు కేసు అసమంజసం
## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధికారులు



**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.పి.శ్రీధర్ పై పోలీసు కేసు అసమంజసం అనీ, దీనిపై న్యాయపరమైన విచారణ చేపడుతూ...జిల్లా అధికారులకు మద్దతునందించాలని కోరుతూ జగిత్యాల జిల్లా శాఖ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షుడు డా. ఎ. అశోక్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ షేక్ యస్మిన్ బాషాకు వేరు వేరుగా ఒక వినతిపత్రం అందజేశారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో కలెక్టర్ యాస్మిన్ భాషను కలెక్టరేట్లోని ఆమె చాంబర్లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధికారులు కలిసి జిల్లా కేంద్రంలో 104 ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందిన ఘటనకు సంబంధించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. పి. శ్రీధర్ పై దాఖలు చేయబడిన కేసు పట్ల తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఒక ఉద్యోగిని తన విధులు సక్రమంగా నిర్వహించమని కోరినందుకు ఈ కేసు దాఖలు చేయడం విచారకరమన్నారు.దీంతో, వైద్య అధికారుల పనితీరుపై, మనోబలంపై మరియు మొత్తంగా ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపవచ్చు నన్నారు.

అందువల్ల, ఈ విషయంలో సమగ్ర మరియు నిష్పాక్షిక విచారణ చేయవలసిందిగా కోరుతూ, వాస్తవాలు మరియు సాక్ష్యాల ఆధారంగా న్యాయం అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను అధికారులు కోరారు. అలాగే గుండెపోటుతో మృతి చెందిన 104 ఉద్యోగి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ప్రజలకు సమర్ధవంతంగా సేవలు అందించడానికి వైద్య సమాజానికి నిరంతర మద్దతు మరియు సమాన పనివాతావరణం అనివార్యం. గత అయిదేళ్లుగ జిల్లా వైద్యాధికారి ఎలాంటి ఆరోపణాలు లేకుండా జిల్లా ప్రజలకు మరియు కార్యాలయ సిబ్బందిని సమన్వయ చేసుకుంటా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన అంకితభావముతో మరియు సమర్థతతో తన విధులను నిర్వర్తిస్తున్నారు. రోగులకు ఉత్తమ సేవలను అందించడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# శ్యాం సింగ్ ను పరామర్శించిన జెఎస్ఆర్



**ఎల్కతుర్తి మే 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు ఠాకూర్ శ్యాం సింగ్ గారి కుమారుడు ఠాకూర్ కిషన్ సింగ్ తెలు కాటుతో మృతి చెందిన విషయం తెలుసుని వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జె ఎస్ ఆర్ మాట్లాడుతూ యువకుడైన కిషన్ సింగ్ విషపు పురుగు కాటుతో మృతి చెందడం బాధాకరం అని, చేతికి అందవచ్చిన కుమారుడు అర్థంతరంగా మృతి చెందడం తీరని లోటని,వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరి వెంట బీజేపీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, మధుకర్, మాజీ ఎంపీటీసీ లచ్చిరెడ్డి, బి.జె.వై.ఎం. మండల అధ్యక్షులు శ్రీకాంత్, రాకేష్, రమేష్ యాదవ్, అదాం, శ్రీనివాస్, రాగిత్తం రెడ్డి,రాజు, వేణు, నవీన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో చదివేది చాలా చిన్నారులు
### పాఠశాల సమయాల మార్పు పై పునః పరిశీలించాలి

**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):**



తెలంగాణలో అధికారులు విడుదల చేసిన 2024-25 విద్యా సంవత్సర క్యాలెండర్లో పాఠశాల సమయంలో మార్పుల పైన పునః పరిశీలించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి మహేష్ గౌడ్ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రాథమిక పాఠశాలలో చదివేది చిన్నారులైనందున వారు ఉదయం తొందరగా నిద్ర లేవని కారణంగా మరియు ప్రముఖ విద్య వేత్తలు సూచించిన విధంగా గత సంవత్సరం మాదిరిగా అన్ని తరగతుల విద్యార్థులకు ఉదయం 9.30 పాఠశాల ప్రారంభించేలా చూడాలని మరియు అలాగే ఈ సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ను రద్దు చేసి ఉపాధ్యాయులు స్వేచ్ఛ పూరిత వాతావరణంలో బోధన నిర్వహించేలా చూడాలని వెంటనే ప్రభుత్వం ఆ దిశగా పునఃపరిశీలించాలని కోరారు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపద్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చెయ్యాలని, పాఠశాలలో వెంటనే స్కావెంజర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాన సాగర్, జైశెట్టి విజయ్, బోగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల సమయాన్ని యథాతథంగా కొనసాగించాలి
### టిజీయుయస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు


**జగిత్యాల జగిత్యాల మే 27 (ప్రజామంటలు):**



ప్రాథమిక పాఠశాలల సమయాన్ని గత సంవత్సరం లాగే యథాతథంగా కొనసాగించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జీ యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అకడమిక్ క్యాలెండర్ లో గత సంవత్సరం ఉన్న అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న అధికారులు ఏ ప్రాతిపదికన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమయాన్ని 9 గంటలకు మార్చారని వారు ప్రశ్నించారు. పాఠశాలల ప్రారంభ సమయాన్ని ఏక రీతిలో ఉంచడం వల్ల అనేక కుటుంబాలలో వివిధ తరగతులు చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపయోగ కారంగా ఉంటుందని క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలను సేకరించి పాఠశాలల సమయాన్ని 9.30 గంటలుగా నిర్ణయించారని వారు పేర్కొన్నారు. అధికారులు ఉపాధ్యాయ సంఘాలతో కనీసం చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలని, ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అన్న విషయాన్ని మరిచి పోవద్దని వారు హితవు పలికారు. జరిగిన పొరపాటును తక్షణమే సరిదిద్ది ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమయాన్ని యథాతథంగా ఉదయం 9.30 గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని వారు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఒడితల ప్రణవ్ బాబు

**జమ్మికుంట మే 27 (ప్రజామంటలు):**



జమ్మికుంట మండలం తనుగుల గ్రామ మాజీ తాజా సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి అన్న కుమారుడి కూతురు పెళ్లి నాగంపేట సౌభాగ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరగగా, పెళ్లికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబుతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఋతుస్రావ దినోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్



**చొప్పదండి మే 27 (ప్రజామంటలు):** రుక్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ నరేందర్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో భాగంగా మహిళల ఋతుస్రావ దినోత్సవ కార్యమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్ హాజరై, సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకి సహజ సిద్ధంగా కాలానుగుణంగా జరిగే నెలసరి సక్రమంగా జరగకపోతే దానివల్ల ఇబ్బందులు అవుతే ప్రతి మంగళవారం చొప్పదండి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి వచ్చి తగు పరీక్షలు చేయించుకొని ఋతుసావ్రం సరి అయినా సమయానికి జరిగేలా చూసుకోవాలి. ఒకవేళ సరిఅయిన సమయానికి తప్పి వెనక ముందు అయినా థైరాయిడ్ సమస్య ఉంటుంది కాబట్టి థైరాయిడ్ పరీక్షలు కాని ఇతర పరీక్షలు చేయించుకొని ఋతు సావ్రం సరి అగు సమయంలో జరిగేలా చూసుకోవాలి అని సూచిస్తూ రక్త హీనత గాని ఇతర జబ్బులు ఉన్న యెడల డాక్టర్ గారిని సంప్రదించి వైద్య సలహాలు పాటిస్తూ, కాలనుగుణంగా వచ్చే పండ్లని విధి గా తినాలి. ఆహార సమయాన్ని తినే సమయ పద్ధతి లోనే తినాలి. పండ్లు, ఆకు కూరలు తిన్న యెడల ఋతుసావ్ర ఇబ్బంది నుండి విముక్తి కలుగుతుంది. ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రం గా చూసుకోవాలని తెలిపారు. తరువాత గ్రామం లోని పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, బృహత్ ప్రకృతి వనం, నర్సరీ గ్రామ పారిశుధ్యాన్ని, పరిశీలించి గ్రామ కార్యదర్శి మెహెతాబ్ ని మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు.

# సమీపించిన వర్షాకాలం
### పచ్చిరొట్టె ఎరువుల కోసం పాసు బుక్ జిరాక్స్ ల క్యూ లైన్

**మల్యాల మే 27 (ప్రజామంటలు):**



జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలోని మల్యాల, నూకపల్లి లో సోమవారం ఉదయం 9:00 గంటలకు నుంచే రైతులు క్యూ కట్టారు. ఎండ వేడికిమి రైతులు లైన్లో నిల్చోలేక ఆధార్ కార్డులు, పాసు బుక్ జిరాక్స్‌లు లైన్లో పెట్టారు.. అవసరానికి సరిపడా పచ్చిరొట్టె విత్తనాలు దొరుకుతాయో లేదో ఆందోళనతో ఈ రైతులు క్యూ కడుతున్నారు. అయితే అధికారులకు మాత్రం రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ మే 27 (ప్రజామంటలు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ గుండ్ల సింగారం కు చెందిన కందుకూరి రాజు కుమార్తెల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంతి ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె బాబురావు, పోలేపల్లి బుచ్చిరెడ్డి మార్నేని వెంకటేశ్వరరావు, రుద్వేగ్ రెడ్డి, రామ్ చందర్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్ట తిరుపతి, గుండ్ల సింగారం గ్రామ పార్టీ నాయకులు నమిండ్ల భాస్కర్, మదాసి దయాకర్, యోసేబ్, వంశీ, రాజేష్, భరత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ వైద్యుల పాత్ర గొప్పది
### - అపోలో హెల్త్ సిటీ డాక్టర్ల ఆధ్వర్యంలో సీపీఆర్, బీఎల్ఎస్ పై అవెర్నెస్ - ఉచితంగా ఫస్ట్ ఎయిడ్ కిట్ల పంపిణీ






**సికింద్రాబాద్ మే 27 (ప్రజామంటలు):** అత్యవసర పరిస్థితుల్లో పేషంట్ల ప్రాణాలను కాపాడటంలో ఎమర్జెన్సీ వైద్యుల పాత్ర ఎంతో గొప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా హైదరాబాద్ లోని షేక్ పేట అర్బన్ హెల్త్ సెంటర్ లో కమ్యూనిటీ సీపీఆర్ (కార్డియో ఫల్మనారీ రిసిస్యూటేషన్), బీఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సఫోర్టు) పై స్థానికులు, ఆశా వర్కర్లు,సెక్యూరిటీ సిబ్బంది, పేషంట్లకు శిక్షణ ఇచ్చారు. అలాగే స్థానికులకు అత్యవసర వైద్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సీపీఆర్ చేయడం ద్వారా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు సీపీఆర్ ఎలా చేయాలో నేర్చుకోవాలని, దీని వలన అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఓ డాక్టర్ గా ఎదుటి వారి ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు. అపోలో హెల్త్ సిటీ ఆసుపత్రి సీఓఓ అపర్ణ రెడ్డి, ఆసుపత్రి డీన్ కే. మనోహర్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అత్యవసర పరిస్థితిలో ఉపయోగపడే ఫస్ట్ ఎయిడ్ కిట్లను కూడా ఈసందర్భంగా స్థానికులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమర్జెన్సీ డాక్టర్లు విశ్వా రెడ్డి, ఇమ్రాన్, సుభాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన పోలీస్ అధికారులు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజామంటలు):**



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐ పి యస్ ఆదేశాల అనుసారం ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డి ఆధ్వర్యం లో మండల అగ్రికల్చర్ అధికారి, ధర్మపురి యస్ఐ, పోలీస్ సిబ్బందితో కలసి ధర్మపురిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ హెచ్చరించారు.

# సామాజిక కార్యకర్త డా. వేల్పుల శంకర్‌కు నంది పురస్కారం






**కోహెడ మే 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త డా. జయ్ శంకర్ కు మెగా ఎంటర్ ప్రైజెస్ వారి నంది పురస్కారాలు మహోత్సవం 2024 కార్యక్రమం డైరెక్టర్ శిరీష రెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం బిర్లా భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నంది అవార్డు పొందడం జరిగింది.తను చేసిన సేవలకు గాను కరోనా సమయం తన ద్విచక్ర వాహనంపై ప్లెక్సీలు రికార్డింగ్ తో ప్రజలను అవగాహనా కలిపించి.తన స్వంత ఖర్చులతో తిరిగి కోహెడ మండలం లోని 27 గ్రామాలలో వాడవదలకు వెళ్లి కరోనా వ్యాధి నుండి ప్రజలు ఎలా రక్షించుకోవాలని తెలపడం జరిగింది. వివిధ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మాస్క్ లు, సానిటైజర్ డబ్బాలు స్టాండ్లు ఇచ్చినందుకు గాను ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు తీసుకున్న సందర్భంగా వేల్పుల శంకర్ మాట్లాడుతూ కరోనా గ్రామీణ ప్రాంతానికి వస్తున్న సందర్భంలో ద్విచక్ర వాహనంపై చేసినటువంటి అవగాహన కార్యక్రమం, స్కూల్ పిల్లలకు మాస్కులు మంచడం జరిగింది. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజులలో మరింత ప్రజలకు దగ్గర అయ్యేటువంటి సేవా కార్యక్రమలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాల శ్రావణ్ రెడ్డి శిశు సంక్షేమ శాఖ నెంబర్ నటుడు రవి శివతేజ (స్వామి) అను అను ప్రసాద్ (ఆరోగ్య టిప్స్ చెప్పేవారు) భాస్కర్ (ప్రముఖ వంటల మాస్టర్) కిరణ్ నటుడు మధు బాబు సీరియల్ నటుడు రుద్ర శ్రీనివాస్ జహీరాబాద్ మాతాజీ ముంతాజ్ సీరియల్ నటీ శశి సీరియల్ నటుడు ప్రణయ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్ గాయకులు కొండారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

**వేలేర్ మే 27 (ప్రజామంటలు):**



ధర్మసాగర్ మండల కేంద్రంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ ఏకశిలా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామ వాసి కుర్చపల్లి వేణు ను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను వేణు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు త్వరగా కోలుకునేల మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# పిన్ని మహేశ్వరితో కలసి తమిళనాట ఆలయాల సందర్శన

## తిరుమలతో అనుకోని అనుభూతి అంటున్న జాన్వీ



ప్రస్తుతం జాన్వీ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా జాన్వీ చెన్నైలోని ప్రముఖ ఆలయాన్ని సందర్శించింది. ముఖ్యమైన పనులు మొదలు పెట్టే ముందు జాన్వీ కపూర్ తన తల్లిని తల్చుకుంటూ శ్రీదేవికి ఇష్టమైన ప్రదేశాలకు వెళ్తుంటుందన్న విషయం తెలిసిందే. ఎక్కువగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటుంటుంది.అయితే, ఈ సారి చెన్నైలోని శ్రీదేవికి ఇష్టమైన ఆలయాన్ని సందర్శించింది. తన పిన్ని మహేశ్వరితో కలిసి జాన్వీ ముప్పాత్తనం ఆలయానికి వెళ్లింది. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. 'మొదటిసారి ముప్పాత్తనం ఆలయాన్ని సందర్శించాను. చెన్నైలో అమ్మకు ఎంతో ఇష్టమైన ప్రదేశం' అంటూ ఫొటోలకు క్యాప్షన్ జోడించింది. ఆలయ సందర్శన సందర్భంగా జాన్వీ సంప్రదాయ లంగాఓనీలో మెరిసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. : శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ (ఏజీనిరలతి ఐజూనీనీస) తరచు తిరుమల వెళు ంటారు. తన సినిమా విడుదలకు ముందు, పుట్టినరోజునాడు, ప్రత్యేక తేదీల్లోనూ ఆమె తిరుమల స్వామి వారిని దర్శించుకుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ తరచూ అక్కడకు వెళ్లడానికి గల కారణాన్ని తెలిపారు. తన తల్లి మరణించిన తర్వాత చాలా అలవాట్లను మార్చుకున్నట్లు చెప్పారు. అమ్మ ఎప్పుడూ తిరుమల దేవుడి పేరును తలచుకుంటూ ఉండేది. షూటింగ్ గ్యాప్‌లో కూడా నారాయణ, నారాయణ అనుకుంటుండేది. ప్రతి ఏడాది పుట్టినరోజు స్వామి వారిని దర్శించుకునేది. ఆమె చనిపోయిన తర్వాత తన పుట్టినరోజుకి నేను ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నా. అమ్మ లేకుండా మొదటిసారి తిరుమల వెళ్లినప్పుడు ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. అక్కడికి వెళ్లిన ప్రతిసారి ఏదో మానసిక ప్రశాంతత లభిస్తుంది. అందుకే తరచు వెళ్తుంటాను' అని చెప్పారు. శ్రీదేవి తల్లి స్వస్థలం తిరుపతి కావడం గమనార్హం.

# ప్రేక్షకుల ముందుకు కల్కి స్పెషల్ బుజ్జి వెహికిల్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 ఏడీదర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో దీపికా కడుకొనే హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇండియన్ మైథలాజికల్ కాన్సెప్ట్ తో స్త్రై÷ జానర్ లో వస్తున్న ఈ సినిమాలో ఇండియన్ దిగ్గజ నటులు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీ రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్. టీజర్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఇక ఇటీవల విడుదలైన బుజ్జి వీడియో అయితే నెక్ట్స్ లెవల్ అనే చెప్పాలి. ఈ సినిమా కోసం బుజ్జి పేరుతో ఒక ఫ్యూచరిస్టిక్ కారు డిజైన్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ కారు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలా స్టైలీష్ గా ఉన్న ఈ కారు టాక్ అఫ్ ది ఇండియా గా మారింది. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఈ కారు గురించే చర్చ నడుస్తోంది. అందుకే ఈ కారును ఆడియన్స్ వద్దకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారట. జూన్ 27న కల్కి విడుదల కానున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్ లో భాగంగా బుజ్జి కారును వాడనున్నారట మేకర్స్. ఇందులో భాగంగా.. భారతదేశంలోని కొన్ని నగరాలకు బుజ్జి ను తీసుకురానున్నారట. అంతేకాదు.. ఆడియన్స్ బుజ్జితో సెల్ఫీలు తీసుకునే అవకాశాన్ని కల్పించనున్నారట. ఆ సమయంలో బుజ్జితో కల్కి టీమ్ కూడా ఉంటారని సమాచారం. దీంతో.. ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# మజాగా మడతేస్తివే పీచుమిఠాయా..



తమిళ అగ్రనటుడు ధనుష్ స్వీయదర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'రాయన్'. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ధనుష్ 50వ సినిమా కావడం విశేషం. ఈ సినిమాలో సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 13న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా సందీప్‌కిషన్, అపర్ణ బాలమురుగన్ నటించిన ప్యూర్ మెలొడీ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు.'నీ ఇకఇకలే కన్నుకొట్టాయా.. నడుం లకలకలే కచ్చగట్టాయా.. మజాగా మడతేస్తివే పీచుమిఠాయా..' అంటూ సాగే పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, ఏఆర్ రెహ్మాన్ స్వరపరిచారు. విజయ్‌ప్రకాశ్, హరిప్రియ ఆలపించారు. ఈ మెలొడీ సాంగ్ స్లో పాయిజన్‌లా శ్రోతలకు ఇంజెక్ట్ అవుతుందని, చిత్రీకరణ కూడా ఆకర్షణీయంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. కాళిదాస్ జయరామ్, ఎస్.జె.సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఓం ప్రకాశ్.

# అంబటి రాయుడు ఓ జోకర్: కేవిన్ పీటర్సన్

టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్ ఓ ఆట ఆడుకున్నారు. లైవ్ షోలో.. రాయుడి ద్వంద వైఖరిని ఎండగడుతూ విమర్శలు గుప్పించారు. అంబటి రాయుడు ఓ జోకర్ అంటూ కెవిన్ పీటర్సన్ అతన్ని తీసిపారేసాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో కేకేఆర్ ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆదివారం చెపాక్ వేదికగా ఏకపక్షంగా సాగిన ఫైనల్లో కేకేఆర్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ముచ్చటగా మూరోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్ అనంతరం మాథ్యూ హెడెన్, కెవిన్ పీటర్సన్, స్టార్ స్పోర్ట్స్ హెూస్ట్ మయాంతి లాంగర్‌తో కలిసి మాట్లాడిన రాయుడు.. కేకేఆర్‌ను ప్రశంసిస్తూనే ఆర్‌సీబీ, విరాట్ కోహ్లీపై విమర్శలు గుప్పించాడు. ఆరెంజ్ క్యాప్‌లతో టైటిల్ గెలవలేమని, సమష్టి ప్రదర్శనలే ఛాంపియన్‌గా నిలబెడుతాయని చెబుతూ.. ఈ సీజన్‌లో కోహ్లీ చేసిన 741 పరుగులను తక్కువ చేస్తూ మాట్లాడాడు. అంతటితో ఆగకుండా ఆర్‌సీబీ టైటిల్ గెలవాలంటే కోహ్లీ తన అత్యుత్తమ ప్రమాణికాలను తగ్గించుకోవాలని, కుర్రాళ్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేందుకు తక్కువ పరుగులు చేయాలని సూచించాడు. ఈ వ్యాఖ్యలతో పాటు మ్యాచ్‌కు ముందు ఆరెంజ్ జాకెట్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సపోర్ట్ చేసిన రాయుడు.. కేకేఆర్ విజయానంతరం పర్పుల్ కలర్ జాకెట్ ధరించడంతో అతన్ని పీటర్సన్, మాథ్యూ హెడెన్ ఓ ఆట ఆడుకున్నారు. ఆర్‌సీబీ, కోహ్లీని ఉద్దేశించి అతను చేసిన వ్యాఖ్యలను, సన్‌రైజర్స్‌కు మద్దతు తెలిపి ఓడిపోవడంతో యూటర్న్ తీసుకోవడాన్ని ప్రస్తావిస్తూ రాయుడిని ఎగతాళి చేశారు. కెవిన్ పీటర్సన్ అయితే రాయుడిని ఓ జోకర్‌గా అభివర్ణించాడు. లైవ్ టీవీలో ఇద్దరు దిగ్గజాలు పరువు తీస్తుండటంతో రాయుడు ఏం చేయలేకపోయాడు. 'ఈ ఇద్దరూ నన్ను ఎగతాళి చేస్తున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వాళ్లతో కలిసి పని చేయడం భారతీయులకు సెట్ అవ్వదు'అని పేర్కొన్నాడు.

# డిఫరెంట్‌గా పవన్ ఓజి చిత్రం



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న సినిమాల్లో 'ఓ.జి' ఒకటి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డి.వి.వి.దానయ్య నిర్మాత. చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు దర్శకుడు సుజీత్. 'భజే వాయు వేగం' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆ చిత్ర కథానాయకుడు కార్తికేయ, దర్శకుడు సుజీత్ కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఓ.జి' సినిమా ప్రస్తావన రాగా, ఆ సంగతుల్ని పంచుకున్నారు సుజీత్. 'పవన్‌కల్యాణ్ సినిమాల్లో జపనీస్ సినిమాల ప్రభావం చాలా ఉంటుంది. పాటల్లోనూ, ఇతర సన్నివేశాల్లోనూ అది కనిపిస్తూ ఉంటుంది. అవకాశం వస్తే పవన్‌కల్యాణ్‌ని ఆ నేపథ్యంలో చూపించాలనుకున్నా. 'ఓ.జి'తో అది నెరవేరింది. ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే మాట నుంచే 'ఓ.జి' అనే పేరు పుట్టింది. అయితే సినిమాలో పవన్‌కల్యాణ్ పాత్ర పేరు ఓజాస్ గంభీర. గంభీర ఆయన పేరు, ఓజాస్ అనేది మాస్టర్ పేరు' అని చెప్పుకొచ్చారు సుజీత్. మొదట తనను రీమేక్ సినిమా కోసం పిలిచినట్టు చెప్పారు సుజీత్. 'పవన్‌కల్యాణ్‌తో ఒరిజినల్ కథ చేయడంలో ఉన్న అనుభూతి, కిక్ వేరు. అదృష్టవశాత్తూ ఒక రోజు 'కొత్త కథ ఏదైనా ఉందా?' అని అడిగారు పవన్‌కల్యాణ్. ఇన్ని రోజులు ఎదురు చూసినందుకు ప్రకృతి అలా సహకరించింది. ఒక్క లైన్ చెప్పగానే ఆయన చేయడానికి అంగీకారం తెలిపార'న్నారు సుజీత్. 'ఓ.జి'లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హస్మి కీలక పాత్ర పోషిస్తున్నారు.

# శరవేగంగా పుష్ప-2 చిత్రీకరణ

## ప్రత్యేక గీతం నటి కోసం అన్వేషణ





ఒకవైపు ప్రచార కార్యక్రమాలతోనూ... మరోవైపు చిత్రీకరణతోనూ బిజీ బిజీగా గడుపుతోంది 'పుష్ప2' బృందం. చిత్రీకరణ దాదాపుగా తుది దశకు చేరుకొంది. ప్రస్తుతం పతాక సన్నివేశాల్ని తెరకెక్కించడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఈ వారం నుంచి రెండు వారాలుపైగానే పతాక సన్నివేశాల్ని తెరకెక్కిస్తారని సమాచారం. పోరాట ఘట్టాలతోపాటు, కొన్ని టాకీ సన్నివేశాలు ఇందులో ఉంటాయని తెలుస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా... సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. రష్మిక మందన్న కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. పతాక సన్నివేశాల తర్వాత... ప్రత్యేక గీతం చిత్రీకరణపై దృష్టి పెట్టనుంది చిత్రబృందం. తొలి భాగంలోని 'ఊ అంటావా...' అంటూ సాగే ప్రత్యేకగీతం ఎంతో ఆదరణ పొందింది. అందుకు దీటుగా 'పుష్ప2'లో ప్రత్యేక గీతం ఉండేలా చిత్రబృందం జాగ్రత్తలు తీసుకొంటోంది. అందుకు సంబంధించిన పనులు కూడా మొదలైనట్టు తెలిసింది. అయితే ఇందులో ఆడిపాడే కథానాయిక ఎవరన్నదే ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ తారల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరి చిత్రబృందం ఎవరిని ఎంపిక చేస్తుందో, ఎవరికి ఆ అవకాశం దక్కుతుందో చూడాలి.

# శ్రీవారిని దర్శించుకున్న విశ్వక్ సేన్

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ దర్శించుకున్నారు. అతనితో పాటు గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్ కూడా స్వామివారిని దర్శించుకుంది. సోమవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చిత్రయూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔఠజీ ÷ూఠుబిబా) హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాను మే 31 విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.


# స్నేహబంధానికి చిహ్నంగా..



తమిళనాట ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'మెయ్యళగన్' ఒకటి. నటుడిగా కార్తీ 27వ సినిమా ఇది. అంతేకాదు, కార్తీ అన్నావది నలైన సూర్య, జ్యోతిక ఈ సినిమాకు నిర్మాతలు కావడం విశేషం. '96'తో తమిళనాట భారీ విజ యాన్ని అందుకున్న సి.ప్రేమ్‌కుమార్ దర్శకుడు. కార్తీ పుట్టినరోజు సందర్భంగా 'మెయ్య ళగన్' అనే ఈ సినిమా పేరును, ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో అరవింద్ స్వామి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.కార్తీ, అరవింద్‌స్వామి మధ్య ఉన్న స్నేహబంధాన్ని ఈ ఫస్ట్‌లుక్ ఆవిష్కరించింది. తమిళ, తెలుగు భాషల్లో ద్విభాష చిత్రంగా రూపొందుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు టైటిల్‌ని త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. రాజ్‌కిరణ్, శ్రీదివ్య, స్వాతి కొండే, దేవదర్శిని, జయప్రకాశ్, శ్రీరంజని, ఇళవరసు తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత, కెమెరా: మహేంద్రన్ జయరాజు, సహనిర్మాత: రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్.

# మిచెల్ స్టార్క్ మమ్మల్ని దెబ్బ కొట్టాడు: పాట్ కమిన్స్

ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ తమను దెబ్బకొట్టాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి పాట్ కమిన్స్ తెలిపాడు. కోల్‌కతానైట్ రైడర్స్ బౌలర్లు చాలా అద్భుతంగా బౌలింగ్ వేశారని ప్రశంసించాడు. చెన్నై పిచ్ 200 ప్లస్ వికెట్ కాదని, 160 పరుగులు చేసి ఉంటే మ్యాచ్ రేసులో ఉండేవాళ్లమన్నాడు. ఐపీఎల్ టోర్నీలో ఆడటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని కమిన్స్ చెప్పుకొచ్చాడు. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా 10.3 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. దాంతో కోల్‌కతా ఖాతాలో మూడో ఐపీఎల్ ట్రోఫీ చేరింది. మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ%ొ% 'కోల్‌కతా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. దురదృష్టవశాత్తు నా సహచరుడు మిచెల్ స్టార్క్ మరోసారి విజృంభించాడు. ఈరోజు మేం అనుకున్న విధంగా ఆడలేకపోయాం. కొన్ని బౌండరీలను కొట్టి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది. మాకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా బౌలింగ్ చేశారు. అహ్మదాబాద్‌లో గత వారం మాదిరిగానే.. వారు బాగా బౌలింగ్ చేశారు. ఈ విజయం పూర్తి క్రెడిట్ బౌలర్లదే. ఇది మంచి బౌలింగ్ వికెట్. 200 ప్లస్ వికెట్ కాదు. మేం 160 పరుగులు చేసి ఉంటే రేసులో ఉండేవాళ్లం' అని అన్నాడు. 'ఈ సీజన్‌లో మాకు చాలా సానుకూలాంశాలు ఉన్నాయి. కుర్రాళ్లు తమ సత్తాను నిరూపించుకొనేందుకు ఉత్సాహం చూపారు. 250 పైగా స్కోర్లను మేం మూడుసార్లు సాధించాం. అంటే మా బ్యాటర్ల ఆటతీరు ఏ స్థాయిలో ఉందోఅర్థమచేసుకోవచ్చు. తీవ్ర ఒత్తిడిలోనూ పోరాటపటిమ చూపించాం. భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, జయ్‌దేవ్ ఉనద్కత్ వంటి బౌలర్లతో పని చేయడం చాలా బాగుంది. ఇలాంటి పెద్ద టోర్నీలో ఆడటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రతి సంవత్సరం మరింత మెరుగ్గా ఐపీఎల్ జరుగుతుంది' అని కమిన్స్ పేర్కొన్నాడు. ఫైనల్‌లో స్టార్క్ 3 ఓవర్లలో రెండు వికెట్స్ తీసి 14 పరుగులు మాత్రమే ఇచ్చాడు.



## మారనున్న రాష్ట్ర అధికారిక చిహ్నం

### చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చ

**హైదరాబాద్,మే27:** రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను కూడా మార్చాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. అలాగే రాష్ట్రగీతంగా అందెశ్రీ రాసిన జయజయహేకు పచ్చజెండా ఊపారు. అలాగే రాష్ట్ర చిహ్నం కూడా తెలంగాణ కు అద్దంపట్టేలా ఉండాలని ఆకాక్షించారు. ఈ క్రమంలో దానిని మార్చాలని నిర్ణయించారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు.టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్‌లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్‌లైన్ జీవోల్లో టీజీగా మార్చారు. ఈ క్రమంలో త్వరలోనే అంటే జూన్ రెండు నాటికి రాష్ట్ర చిహ్నం అధికారికంగా ఖరారు అయ్యే అవకాశం ఉంది.

## వీధికుక్కల దాడిలో వ్యక్తి మృతి

**శ్రీకాకుళం,మే27:** జియ్యమ్మవలస : పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బిత్రపాడు గ్రామంలో వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. బిత్రపాడులో ఇద్దరు వ్యక్తులపై కుక్కలు దాడి చేశాయి. తీవ్రగాయాలతో నీరస శంకర్రావు మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన శంకర్రావు పరిస్తితి విషమం వుండడంతో చినమెరంగి సామాజిక ఆరోగ్య కేంంద్రానికి తరలించారు. గాయపడిన మరో వ్యక్తికి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మండలంలో ఇటీవల కుక్కల దాడుల్లో ఇద్దరు మృతి చెందారు. అయినా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

## నాగోల్ హోటల్‌లో కుప్పకూలిన లిఫ్ట్

### 8మందికి తీవ్ర గాయాలు..పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,మే27:** శుభమా అని కూతురి ఎంగేజ్‌మెంట్ చేసుకుంటుంటే లిఫ్ట్ ప్రమాదం ఇరు కుటుంబాలను ఇబ్బందికి గురి చేసింది. నాగోల్ పీఎస్ పరిధి సాయినగర్ కినార గ్రాండ్ హోటల్‌లో సాంకేతిక లోపంతో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. నాగోల్‌కు చెందిన మాల్యాద్రి అనే వ్యాపారి కుమార్తె ఎంగేజ్‌మెంట్ వేడుక కినార గ్రాండ్ హోటల్లో నిర్వహించారు. 8 మంది అతిథులు ఫోర్త్ ఫ్లోర్ నుంచి లిఫ్ట్‌లో కిందకు వెళుతుండగా సాంకేతిక లోపంతో సెల్లార్ వరకూ అతివేగంగా చేరుకుంది. భయాందోళనలకు గురైన వారు కేకలు పెట్టారు. సెక్యూరిటీ సిబ్బంది లిఫ్ట్ డోర్స్ విరగ గొట్టి లోపల ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి కాళ్లు ఫ్రాక్చర్ అయ్యాయి. మరో ముగ్గురు స్వల్ప గాయాలయ్యాయి. స్వల్ప గాయాలైన ముగ్గురినీ108 వాహనంలో కామినేని ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు మాత్రం క్షేమంగానే ఉన్నట్టు తెలుస్తోంది. వీరబ్రహ్మం, రవిశంకర్ రెడ్డి, మణికొండ గుప్తాలకు స్వల్ప గాయాలు కాగా.. మనోహర్, షాహిద్ బాబా, కళ్యాణ్ కుమార్ల కాళ్లకు ఫ్రాక్చర్ అయినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్‌హెచ్‌ఓ పరశురామ్, ఎస్‌ఐ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మాల్యాద్రి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో లిఫ్ట్‌లో ఎంత మంది ఉన్నారన్నది తెలియరాలేదు. అయితే ఎనిమిది మందికి తీవ్రగాయాలైనట్లు తెలుస్తోంది.

## కార్డెన్ సర్చ్‌లో అనుమతిలేని వాహనాలు స్వాధీనం

**అనకాపల్లి,మే27 :** మండల కేంద్రం బుచ్చయ్యపేటలో కార్డెన్ సర్చ్‌లో పలు వాహ నాలు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు ఆధ్వర్యంలో సర్కిల్ లోని బుచ్చయ్యపేట ఎస్సై ఈశ్వరరావు, రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు, కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు రోలుగుంట ఎస్సై సురేష్ లు బుచ్చయ్యపేట గ్రామంలో తెల్లవారుజాము నుండి కార్బన్ అండ్ సెర్చ్ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. గ్రామంలోని సరైన పత్రాలు లేనటువంటి 58 ద్విచక్ర వాహనాలను రెండు ఆటోలు సీజ్ చేసి దర్యాప్తు చేస్తన్నట్లు ఎస్ ఐ డి ఈశ్వరరావు తెలిపారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో నక్సల్స్ హింస

### రెండు సెల్ టవర్లు దగ్ధం

**రాయ్‌పూర్,మే27:** ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లతో రెచ్చిపోయిన నక్సలైట్లు ఆదివారం అర్ధరాత్రి మరో దారుణమైన ఉదంతానికి పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో నిర్మాణంలో ఉన్న రెండు బీఎస్‌ఎన్‌ఎల్ టవర్‌లకు నిప్పు పెట్టారు. ఆ తర్వాత నక్సలైట్లు పలు బ్యానర్లు, పోస్టర్లను కూడా అక్కడ వేశారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలోని చమేలీ గ్రామం పరిధిలో చోటుచేసుకుంది. ఛోటాదొంగర్ పోలీస్ స్టేషన్‌కు 4 కిలోమీటర్ల దూరంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం విశేషం. దీంతో ఆ ప్రాంతంలో జిల్లా పోలీసు బలగాలు, ఐటీబీ అధికారులు సోదాలు చేస్తున్నాయి. టవర్‌ను త్వరలో ప్రారంభించబోతున్నారని తెలిసి నక్సలైట్లు దానికి నిప్పుపెట్టారని భద్రతా బలగాలు తెలిపాయి. అంతేకాదు ఛోటెడోంగర్‌కు చెందిన పద్మశ్రీ వైద్యరాజ్ హేమచంద్ర మాంఝీని బ్రోకర్‌గా అభివర్ణించి దేశం నుంచి వెళ్లిపోవాలని నక్సలైట్లు( బెదిరించారు. ఇప్పటికే పద్మశ్రీ హేమచంద్ర మాంఝీ మేనల్లుడు కోమల్ మాంఝీని నక్సలైట్లు దారుణంగా హత్య చేశారు.

# బంగ్లాలో తీరం దాటిని రీమాల్ తుఫాన్

**- ఈదురుగాలులతో బంగ్లాదేశ్ అతలాకుతలం**

**- తెలుగు రాష్ట్రాల్లోనూ విపరీతంగా ఈదురుగాల వర్షం - మొత్తం 15మంది చనిపోయి ఉంటారని అంచనా**



**కోల్‌కతా/విశాఖపట్టణం,మే27:** తీవ్ర తుఫానుగా బలపడిన 'రెమాల్' పశ్చిమబెంగాల్‌లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్‌లోని మంగ్లా పోర్టు సమీపంలోని ఖేపుపుర మధ్య ఆదివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటలకు 120-135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు రెమాల్ ఆదివారం రాత్రి బంగ్లాదేశాన్ని తీరాన్ని తాకిందని, బెంగాల్ తీరాన్ని దాటే ప్రక్రియను ప్రారంభించిందని అక్కడి అధికారులు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12.00-1.00 మధ్య తీరాన్ని దాటిందని, ఆ తర్వాత రెమాల్ తుఫాన్ బలహీనపడుతుందని తెలిపారు. పశ్చిమబెంగాల్ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లక్ష మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టు అధికారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమాన సర్వీసులను రద్దు చేశారు. తుఫాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో 8 లక్షల మందికి పైగా ప్రజలను అక్కడి అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో( మంగళవారం వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాలపై రీమల్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఓ వైపు ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే అంతలోనే వాతావరణం మారిపోతుంది. తెలంగాణలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలుల ధాటికి ప్రజలు ప్రజలు చిగురుటాకులా వణికిపోయారు. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో 15 మంది వరకు చనిపోయారు. భారీగా భారీ ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు కొమ్ముగుట్టలో వర్షం ధాటికి నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మల్లేష్ (38), అతని కుమార్తె అనూష (11), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన కూలీలు చెన్నమ్మ (37) రాములు(40) అక్కడికక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లిలో చెట్టుకొమ్మలు విరిగిపడి యాదాద్రి జిల్లా బొమ్మలరామారంనకు చెందిన నాగిరెడ్డి రామిరెడ్డి, ధనంజయ్య దుర్మరణం చెందారు. ములుగు మండలం క్షీరాసాగర్‌లో గోడ కూలి ఇద్దరు మరణించారు. ఈదురుగాలుల ధాటికి కోళ్లఫారం గోడ కూలడంతో గణపురం గ్రామానికి చెందిన గంగ గౌరీశంకర్ (30), చంద్రాయణగుట్టకు చెందిన భాగ్య(40) చుట్టాల వద్దకు వచ్చి మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్‌కర్నూల్ సమీపంలోని మంతటి చౌరస్తా దగ్గర షెడ్డుపై నుంచి సిమెంటు ఇటుకలు పడి వికారాబాద్ జిల్లా బషీర్‌బాద్ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన వేణు (34) మృతి చెందాడు.

అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు రైతులు మృత్యువాత పడ్డారు. బిజినేపల్లి మండలం నంది ఒడ్డెమాన్‌లో రైతు అంజన్‌రెడ్డి (49), తిమ్మాజీపేట మండలం మారేపల్లిలో రైతు కుమ్మరి వెంకటయ్య (55) పొలంలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు గురయ్యారు. తెలకపల్లికి చెందిన దండు లక్ష్మణ్ (12) పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ శివారు హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. వనస్థలిపురం గణేష్ ఆలయం రోడ్డులో భారీ చెట్టు కూలిపోవడంతో ట్రాఫిక్ జాం అయ్యింది. పలు కార్లు దెబ్బతిన్నాయి. హయత్‌నగర్-1 డిపోలో చెట్టు విరిగి పడడంతో బస్సు ధ్వంసమైంది. అర్ధరాత్రి వరకు విద్యుత్ లేక చాలా కాలనీల్లో జనం అల్లాడిపోయారు. రాయదుర్గం, గచ్చిబౌలి, టీఎన్‌జీవో కాలనీ, గౌరవెలి ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడ్డాయి. వర్షం ధాటికి ఐకియా, బయో డైవర్సిటీ, కొండాపూర్ సర్కిల్, గచ్చిబౌలి ఔటర్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. రీమల్ తుఫాన్ దాటికి తెలంగాణలో వర్షాలు కురవగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

## కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన తుంగూర్ క్రీడాకారిణి గొల్లపెల్లి శృతి




**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26 వ తేదీ ఆదివారం రోజున ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ లు మరియు సర్టిఫికెట్ ల ప్రధానోత్సవ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి శృతి పాల్గొని కటా, కుమితే (ఫైట్) అంశాల్లో విశేష ప్రతిభ కనబర్చి కరాటే లో ప్రతిష్టాత్మకమైన బ్లాక్ బెల్ట్ సాధించగా కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ , చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్ అందుకుందని కోచ్ ,జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం బీర్ పూర్ మండలం లోని తుంగూర్ ప్రభుత్వ పాఠశాల కరాటే శిక్షణ ప్రారంభించి ఇప్పటి వరకు వివిధ స్థాయిలో బెల్ట్ సాధించటమే కాకుండా 32 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో 28 పథకాలు, 16 జాతీయ స్థాయి పోటీల్లో 14 పథకాలు సాధించి అంతర్జాతీయ పోటీల్లో పథకం సాధించటమే ధ్యేయంగా సాధన చేస్తున్నట్లు వివరించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన శృతి మాట్లాడుతూ.... గత 12 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్న కోచ్ కి తన శిక్షణ కు సహకరించిన తల్లితండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారిణి కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకట రమణ, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ యం. లింగయ్య, ఎ. కాంతారావు, టి. నరేష్, ఎ. సంతోష్, ఆర్. రాము తదితరులు అభినందించారు.(

## దసలిపట్టు రైతుల ఆందోళన



**మహాదేవపూర్ మే 27 (ప్రజామంటలు):** సహజ అడవులను ఆశ్రయించి సాంప్రదాయ దసలిపట్టు కాయలను ఉత్పత్తి చేసే రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో ఆందోళనకు దిగారు. మూడు నెలల కాలం పాటు వీరు ఉత్పత్తి చేసిన దసలి పట్టు కాయలను స్థానిక టస్సర్ అధికారులు ఓపెన్ యాక్షన్ లో టస్సర్ నేత కార్మికులకు అమ్మారు. డిసెంబర్ నుండి నేటి వరకు దసలి కాయలను పండించిన రైతులకు డబ్బులు రాకపోవడంతో నేడు టస్సర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. సుమారు 600 మంది రైతులకు సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా రాష్ట్ర టస్సర్ సంస్థ అధికారులు సకాలంలో డబ్బులు చెల్లించేవారు. అధికారులు ఓపెన్ యాక్షన్ లో రైతుల పంటను డిసెంబర్లోనే అమ్మినప్పటికీ నేటికి డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు అవుతున్నారు. తమకు వారం రోజుల్లోగా డబ్బులు చెల్లించాలని రైతులు అధికారులను కోరుతున్నారు. ఎలాగైనా రైతుల పరిస్థితిని అధికారులకు దృష్టికి తీసుకుపోయి పది రోజులలో రైతులకు డబ్బు జమ అయ్యేలా చూస్తానని టస్సర్ టెక్నికల్ అసిస్టెంట్ తడక రవి రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ నరేందర్, గ్రామ కార్యదర్శి మెహతాబ్, ఏ ఎన్ ఎం లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి దేవి, వివో లు మంగ, కవిత, కారోబార్ సలీమ్,అంగన్వాడి టీచర్ స్వరూప,ఆశ వర్కర్ లు, మహిళ సంఘాల అధ్యక్షులు, భారీగా మహిళా సోదరీమణులు అందరు పాల్గొన్నారు.

## వేములవాడకు పోటెత్తిన భక్తులు

**వేములవాడ,మే27:** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం వేములవాడకు భక్తులు పోటెత్తారు. శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం వేకువజాము నుంచే భారీగా తరలివచ్చారు. తెలంగాణలోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది భక్తులు చేరుకున్నారు. రాజన్న దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. కోడె మొక్కుల కోసం క్యూలైన్‌లో భారీగా భక్తులు వేచి ఉన్నారు. ఆలయ ఈవో రామకృష్ణ, అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం కావడంతో రాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతోపాటు కోడె మొక్కును తీర్చుకున్నారు.

## కప్పం చెల్లింపులకే రేవంత్ ఢిల్లీ యాత్రలు

### బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ ఆరోపణ

**హైదరాబాద్,మే27:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక విమానంలో వారానికోసారి ఢిల్లీ వెళ్తున్నారని.. కప్పాన్ని తరలించేందుకే విమానాన్ని వినియోగిస్తున్నారని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. సీఎం విమానం ఢిల్లీకి వెళ్లే ముందు ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.

## సిఎం జగన్ అండతోనే భూదందా

**- 2వేల కోట్ల దందాపై విచారణ జరిపించాలి**

**- కేంద్రానికి టిడిపి నేత బోండా ఉమ డిమాండ్**



**విజయవాడ,మే27:** ఉత్తరాంధ్రలో పెద్ద ఎత్తున భూదోపిడీ జరిగినా చర్యల్లేవని తెదేపా నేత, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. సీఎస్ జవహర్‌రెడ్డి ప్రమేయంపై ఆధారాలున్నా చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొండా ఉమా మాట్లాడారు.'సీఎం జగన్, ఆయన బంధువుల అండతో సీఎస్ జవహర్‌రెడ్డి భూ కుంభకోణానికి పాల్పడ్డారు. భోగాపురం మండలంలో సీఎస్ రూ.2వేల కోట్ల స్కామ్ చేశారు. జీవో 596 ద్వారా డీఫామ్ పట్టాలను కొట్టేస్తున్న తీరుపై విచారణ లేదా?ఎన్నికల సమయంలో అధికార దుర్వినియోగంపై తీసుకున్న చర్యలేవీ? ఈసీకి చాలాసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. సీఈవో స్పందించనందున జవహర్‌రెడ్డి అక్రమాలపై దిల్లీలో సీఈసీకి ఫిర్యాదు చేస్తాం. సీఎస్ బాధ్యతల నుంచి ఆయన్ను తప్పించాలి. అవసరమైతే హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరపాలి. డీ పట్టాలన్నీ సీజ్ చేసి అధికారులందరిపైనా విచారణ జరపాలి. ఆరోపణలు చేసిన వారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. సీఎస్, ఆయన కుమారుడు, తాడేపల్లి పెద్దలు కలిసి భూదోపిడీకి పాల్పడ్డారు. నిజాలు వెలికితీసిన వ్యక్తులను సీఎస్ బెదిరిస్తున్నారు. జవహర్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మా ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని బొండా ఉమా డిమాండ్ చేశారు. రూ.2వేల కోట్ల విలువైన భూ కుంభకోణం సీఎం జగన్, ముఖ్యమంత్రి బంధువుల దయతోనే జరిగిందని టీడీపీ సీనియర్ నేత బోండా ఉమ ఆరోపించారు. జగన్ అండతో సీఎస్ జవహర్ రెడ్డి, ఆయన కుమారుడు, తాడేపల్లి పెద్దలు కలిసి ఈ భూ దోపిడీకి పాల్పడ్డారన్నారు. భోగాపురం మండలంలో జరిగిన ఈ భూ కుంభకోణంపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే విచారణ జరిపించాలని బోండా ఉమ డిమాండ్ చేశారు. జీవో 596 ద్వారా డీఫామ్ పట్టాలను కొట్టేస్తున్న తీరు స్పష్టంగా ఉంటే సీఎస్ ఎందుకు విచారణ కోరట్లేదని ప్రశ్నించారు. పెద్ద కుంభకోణం కాబట్టి సీఎస్ జవహర్ రెడ్డిని బాధ్యతల నుంచి తప్పించి అవసరమైతే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బోండా ఉమ డిమాండ్ చేశారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com